ENTERED

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

అక్టోబర్ 03, 2010

Entered

ట్రాఫిక్ టెర్రర్

హ్యాపీ బర్త్‌డే

(2010 అక్టోబర్ 3 నుంచి 2010 అక్టోబర్ 9 వరకు)

మద్దాలి శ్రీతేజ్
అక్టోబర్4
ఉజ్వల-వంశీకృష్ణ
చిక్కడపల్లి- హైదరాబాద్

బిందుమైత్రి
అక్టోబర్
పుష్పలత-మట్టయ్య
వరంగల్-ఖమ్మం

ఎన్.ఎమ్.ఫర్హాన్
అక్టోబర్3
మెహ్రూన్‌బేగం-మహ్మద్
కిషన్‌బాగ్-హైదరాబాద్

ఎన్.ఉమర్ అవాజ్ బాష
అక్టోబర్
ఆయేషాబాను-ఎమ్.బాష
అగడి-కడప

పి.మధుప్రియ
అక్టోబర్3
సురేఖ-వెంకటేష్
జియాగూడ-హైదరాబాద్

సిరిప్రియ
అక్టోబర్6
లక్ష్మి-ప్రసాద్
వనపర్తి-మహబూబ్‌నగర్

సాయిప్రియ
అక్టోబర్9
లక్ష్మి-ప్రసాద్
వనపర్తి-మహబూబ్‌నగర్

పవన్ కుమార్
అక్టోబర్5
లక్ష్మి - నాగేశ్వరరావు
శ్రీకాకుళం

ఎమ్.డి.అఫ్రున్
అక్టోబర్3
నసీంబేగం-ఖలీల్
కిషన్‌బాగ్-హైదరాబాద్

ఎన్.శ్రేయ
అక్టోబర్3
వెంకటప్పమ్మ-మురహరిరాజు
రొంపిచర్ల-గుంటూరు

ENTERED

మనలో మాట

కామన్ గేమ్స్



ఆటా లేదు పోటీ లేదు ఫలితం పేరు ఫెయిల్యూర్ అన్నట్టుగా ఉంది పరిస్థితి! నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే కామన్ వెల్త్ క్రీడలకు ఈ విడత వేదిక మన రాజధాని ఢిల్లీ. దేశదేశాల్లో మన దేశ గౌరవ ప్రతిష్టలు పెరగటానికి ఈ క్రీడాసంగ్రామం ఒక సుహృద్భావ సందర్భం కావాలి. కానీ, దానికి భిన్నంగా ఆటలు ప్రారంభం కాకముందే అక్షింతలు పడుతున్నాయి. క్రీడామైదానాల్లో నిర్లక్ష్యమూ అవినీతీ జంటగా స్వైరవిహారం చేస్తున్నాయి.

సాధారణంగా ఆటలకు ఆతిథ్యమిచ్చే దేశాలు ఇలాంటి సందర్భాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఉపయోగించుకుంటాయి. 2008లో ఒలింపిక్ క్రీడలను నిర్వహించిన చైనా ఎంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, సెహబాస్ అనిపించుకొంది. ప్రపంచం ఆశ్చర్యపోయేలా, అత్యద్భుతమని పొగిడేలా శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించుకొంది. తన సమర్థతను ప్రపంచానికి చాటింది. వర్షాలు వచ్చినా, వాతావరణం ప్రతికూలించినా ఆటలు నిర్విఘ్నంగా సాగిపోయేలా చేసిన ఏర్పాట్లు నివ్వెరపరిచాయి. 'ఇలాంటి ఈవెంట్లు ఎలా నిర్వహించాలో చైనా ప్రపంచానికి కొత్త పాఠం నేర్పింది. 2012లో ఈ క్రీడల నిర్వహణ మాకొక పెద్ద పరీక్షే!' అని ఇంగ్లాడు దేశాధినేత పేర్కొనటం చైనా ప్రతిభాపాటవానికి పెద్ద తార్కాణం. దేశంలో అనేక క్రీడాగ్రామాలూ, శాశ్వత ప్రాంగణాలూ వెలయటానికి, వేలాదిమంది క్రీడాకారులను ప్రోత్సహించటానికీ చైనా ఒలింపిక్స్‌ను ఉపయోగించుకొంది. పతకాల పట్టికలో అగ్రస్థానానికి ఎగసి, తన సత్తాను చాటిచెప్పింది.

దీనికి భిన్నంగా అరకొర నిధులూ, అలక్ష్యం, అవినీతి, ఆధిపత్య పోరూ వంటివి పుష్కలంగా పేరుకుపోయిన మన క్రీడావని కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణను అభాసుపాలు చేసేలా వ్యవహరిస్తోంది. నిర్మాణాలు సాగుతుండగానే అవినీతి బీటలు, టెండర్లలో చేతివాటపు జాడలు, నిర్వాహకుల్లో పెత్తందారీ ధోరణులూ ... క్రీడాభిమానులను విస్తుపోయేలా చేస్తున్నాయి. ఏర్పాట్లు ప్రారంభమైన దగ్గరనుంచీ ఇలాంటి అవకతవకలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటికి బాధ్యులపై చర్యలు తీసుకున్నదీ లేదు, పరిస్థితిని చక్కదిద్దిందీ లేదు.

నేటినుంచి క్రీడాసంరంభం ప్రారంభం అవుతుంది.

ఇందుల్లో మన ప్రతిభాపాటవాలూ పతకాల మాట ఎలా ఉన్నా; నిర్వహణలోనూ, ఆతిథ్యంలోనూ లోటుపాట్లు కొనసాగితే దేశం పరువు నవ్వుల పాలవుతుంది. అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఈ క్రీడల సందడి దిగ్విజయంగా ముగియాలని కోరుకుందాం. ఇలాంటప్పడే ఎవరైనా- 'పంపకాలూ అంపకాలూ; పదవులను కట్టబెట్టడాలూ, గనులను కొల్లగొట్టడాలూ, ధనం కూడబెట్టడాలూ, జనం సొమ్ము మింగేయడాలూ, కబ్జాలూ కైంకర్యాలూ, మాయలూ మతలబులూ వంటి వాటిలో మనవాళ్లకు పోటీలు పెట్టి చూడండి. ఎన్ని స్థానాలనైనా అవలీలగా ఆక్రమించకపోతే అప్పడడగండి.' అని కామెంటు చేస్తే- తల దించుకోవడం తప్ప - ఏమాత్రమూ ఎదురుచెప్పలేం! అవును మనకు బాగా వంటబట్టిన కామన్‌గేమ్స్ అవేకదా మరి.

ఇదీ, మన పరిస్థితి!

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
రుచి	...	7
సీరియల్	...	10
లైట్‌తీస్కో	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
ఈ పేజ్	...	17
కథ	...	18
కొత్త పుస్తకాలు	...	20
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4
మార్గం చూపిన 'మావో సూక్తులు'

సినిమా ... 8
అభ్యుదయ దర్శక తిలకుడు

లైట్ తీస్కో ... 21
నాన్న చెప్పులు!



ఆకట్టుకున్న గోపురం విశేషాలు

19.9.10 సంచికలో స్వర్ణగోపురం విశేషాలు బాగున్నాయి. తిరుమల దేవుని ఆనందనిలయం అనంత స్వర్ణమయం నిజం. చోళరాజులు, విజయనగర రాజులు, వారి మంత్రుల భక్తి కొనియాడదగినది. 15వ శతాబ్దం నుండి నేటి వరకు నిత్య పూజలు, బ్రహ్మోత్సవాలు అశేష భక్తులనాకర్షిస్తూనే ఉన్నాయి.

ఆచార్య నారాయణరావు,
గడ్డిఅన్నారం.

విపులం... విజ్ఞానదాయకం

విశ్వ సృష్టి ఎలా జరిగింది కవర్ స్టోరీ అనేక అంశాలతో విపులంగా వివరించినందున విజ్ఞానదాయకంగా వుంది. విశ్వం సృష్టికి భౌతికశాస్త్రమే పునాది. విశ్వం స్థిర నమూనా ప్రకారం 24 రకాల ప్రాథమిక పదార్థకణాలు, 4 రకాల ప్రాథమిక శక్తులతో నిర్మితమైనది. పరమాణుసిద్ధాంతంతో విశ్వం ముడిపడింది. దేవుడు సృష్టించలేదు. దేవుడు అతీత శక్తి అనే వికల్పితం. కమ్యూనిస్టు యోధుడు గోపాలన్ పాతతరం కమ్యూనిస్టు యోధులతో ఒకరు. ఎక్కువ కాలం జైలు జీవితం అనుభవించారు. ఆయన రచన ప్రజాసేవలోనా అనుభవాలు అందరు చదవదగినది. నాలుగు దశాబ్దాలపాటు స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం కొరకు దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించిన కామ్రేడ్ గోపాలన్‌ను పరిచయం చేసినందుకు ధన్యవాదాలు.

టి. శ్రీరామమూర్తి
గాజువాక విశాఖ

అద్భుత స్వర్ణ గోపురం!

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆనంద నిలయం స్వర్ణగోపురం విశేషాలు చెప్పలేనంత ఆధ్యాత్మిక ఆనంద పరవశం కలుగచేశాయి! తిరుమలకు వచ్చే భక్తులు నిత్యం స్వామి దర్శనం పిమ్మట, స్వర్ణగోపురాన్నికొద్దిక్షణాలు కనులారా చూసి, స్వామితో పాటు శ్రీదేవి భూదేవి అమ్మవార్లను స్మరించుకుంటూ వుంటారు! చోళరాజుల నాటి ఈ శిల్ప కళావైభవం నభూతో.. న భవిష్యతి!!! ఆధ్యాత్మిక కవులు, గ్రంథకర్తలు అలనాడే ఎన్నో వర్ణనలు గావించారు. చిన్నారిబిడ్డలకు చక్కని తెలుగు భాషను, సాంప్రదాయాలను, చిన్నతనంలోనే తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు నేర్పించాలి. కాని ఆధునికత పేరుతో డ్యాన్సు బేబి డ్యాన్సులకు పంపుచూ భావ దారిద్ర్యాలను ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికైనా నేటి ఆధునిక తల్లిదండ్రులు మేలుకొని ఆలోచించాలి! వికృత సంస్కృతికి వీడ్కోలు చెప్పాలి! రాచపాళెం వారి ఓంకారాలు కవిత కనువిప్పు కావాలి. సినీ సెంటిమెంట్లు చదివాం.

జోగిమహంతి సుధాకరరావు
పట్నాయక్, కాకినాడ,

విలువైన విశ్వసృష్టి కథ

స్నేహ అట్టమీదికథ విశ్వసృష్టి గురించిన విషయ సరంజామా విలువైనదిగా ఉంది. సంగీతం.. మాలో సగం.. చిత్రావళి పసందుగా ఉన్నాయి. సినిమా కబుర్ల పరంపరలో ఈ వారం సెంటిమెంట్ల వంతయింది. చూద్దామాలో 'స్వర్ణగోపురం' విశేషాలు బావున్నాయి. 'బాలనేస్తాలు' లో చూసేద్దాం అంశం మాకెంతో నచ్చింది. కవిత్వమ్... కవితలు.. సామాజిక ప్రయోజకత్వం కూడుకుని... కోట్లు పలికే బుడతడిబొమ్మలు.. వంటి అంశాలతో, తెల్సా శీర్షిక చాలా చక్కగా ఉంది. మురళీకృష్ణగారి 'పుత్రేషణి' కథ చదింవింపజేసింది. 'వికాసం' పేజీని పెద్దలందరూ చదివి అవగాహన చేసుకోవాల్సి ఉంది. 'మనలోమాట' అంగీకరించే విధంగా ఉందీవారం!

నేమాన సుభాష్ చంద్రబోస్,
శ్రీకాకుళం టౌన్.



మనలోమాట బావుంటోంది

ఎడిటోరియల్ చక్కగా ఉంటోంది. ఈ వారం ప్రతి పేజీ ఆహ్లాదకరంగా ఉంది. గడినుడి, విస్తృతంగా ఇవ్వాలి. చిట్కాలు స్పష్టంగా ఉండాలి.

వాస్తు రామచంద్ర, రాంజీనగర్,
నెల్లూరు.

మనసుపై ముద్ర వేసింది

ఆదివారం అనుబంధం ఎంతో ఆకర్షణీయంగా వుంటోంది. ఈ వారం వికాసం మా మనసుపై చెరగని ముద్ర వేసింది. ఓంకారాలు కవిత అద్భుతంగా వుంది. సినీ సెంటిమెంటు వివరణ బాగుంది. రుచి వంటకాలు నోరూరించాయి.

టి.వి.డి.ఎన్.సీతారామారావు,
విజయవాడ.

★



కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేదైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషకం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో పేడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ ప్రక్కనవున్నకూపన్‌పంపండిలేదా ఇంకా ఈజీ:

CHENNAI:
0-9789099589
ఫోన్: **044-42121947**

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని SMS చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.1000/-ల కు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 600 017.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ మరియు ఫ్రీ మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** D.No.2-6-286, C.V.R.N Road, Near:Inspection Bunglow. **Cell:**9392417745, 9030455603. ● **SURYAPET:**Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:**9392417745, 90304 55603. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478.● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502.**Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384.● **KURNOOL: Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

స్ఫూర్తి



- పెన్నా అనంతరామశర్మ
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

మార్గం చూపిన 'మావో సూక్తులు'



ఆ మధ్యనే భారత్ - చైనా సరిహద్దు తగాదా రావడం పార్టీలో చీలికలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఆదశలోనే సరిగా సమయం జ్ఞాపకం లేదు. కామ్రేడ్ ఈశ్వరయ్య 'మావో సూక్తులు' అనే పుస్తకం తీసుకుని మా ఇంటికి వచ్చాడు. ఆ పుస్తకం నాకిమ్మని బతిమిలాడి మూడు రూపాయలిచ్చి దాన్ని సొంతం చేసుకున్నాను. దాన్ని అప్పుడింత అప్పుడింత పూర్తిగా చదివాను. పుస్తకం పూర్తిగా చదివిన కొద్ది రోజులకు నక్సల్‌బరి పోరాటంతో పార్టీలో మళ్లీ చీలిక వచ్చింది. ఆ సందర్భంగా రహస్యంగా ఉన్న నాయకులు మా ఇంటికొచ్చి బస చేసి మావో సూక్తుల పుస్తకాన్ని చదివి పంపిస్తామని తీసుకెళ్లారు. తిరిగి నా చేతికి రాలేదు. కానీ అందులోని కొన్ని సూక్తులు నేటికీ నా స్మృహలో మెదులుతున్నాయి.

'ఈ ప్రపంచం మీది, మాది కూడా చివరికి మీది, మీరు ఉదయించి పైకొస్తున్న సూర్యులు, పట్టపగటి ప్రభావం మీది. మాది అస్తమించే దశో అన్న మాటలు ముప్పై సంవత్సరాలు నిండుతున్న నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. నా మీద సామాజికంగా ఎంతో కర్తవ్యమున్నదనిపించింది.

1957లో మా నాయనగారి ఆకాంక్ష మేరకు ఇంజనీరింగ్ చదువు మానేశాను. కలిమేర గ్రామంలో కులవృత్తి చేసుకుంటూ వ్యవసాయం చేపట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అదే సంవత్సరం నవంబర్‌లోనో, డిసెంబర్‌లోనో నర్రా రాఘవరెడ్డి అప్పటికి ఆయన పేరు తెలియదు) దళం బుర్రకథ చెప్పేముందు ఒక పాట పాడారు. తరువాత కాలంలో ఆ పాట సుద్దాల హన్మంతుగారు రాశారని తెలుసుకున్నాను.

అమరవీరులకు జోహార్లు/ జోహార్లు, జోహార్లు, జోహార్లు / స్వాతంత్ర్య రథమ్ము నెక్కి / సమర వీధులందు తోలి / అతివాద శరముల గురిపి/ అసువులపై నాసవదిలి / సై సైరా భళి సై/ ప్రళయకాల రుద్రులయ్యి/ ప్రజల దాస్య మండుగంటగ/ వీర శూర తనము మెరయ/ ధీరులు ఉరికంబమెక్కి/ సై సైరా భళి సై/ స్వరక్త ధారలన్ గురిపి/ స్వతంత్ర బీజములు నాటి/ వీర స్వర్గ వాసులైన/ విప్లవయోధులకు నిత్య/ జోహార్లు, జోహార్లు జోహార్లు...

ఈ పాట నాకు 1948 ఏప్రిల్ 10న జరిగిన ఘటన గుర్తుకుతెచ్చింది. పాదూరు జనాపరెడ్డి మా ఇంటి పక్క బావి వద్ద సేద్యం చేసేవాడు. కంసలి కృష్టయ్య మా ఎదురింట్లో ఉండేవాడు. వీరిద్దరూ ఆనాటి దళనాయకులు. వారితో నా స్నేహం కొనసాగింది. వారు చెప్పిన కొరియర్ పని చేయడం, మా ఇంటికి కొద్ది దూరంలో ఉన్న చావడి (పీర్లకొట్టం)లోకి ఎవరన్నా కొత్తవారు గాని అధికారులు గానీ వస్తే వెంటనే సమాచారం అందించేవాణ్ని. మా ఇంటి పక్క గడ్డివాములో ఆయుధాలు దాచినప్పుడు అవసరమైన నిఘా పెట్టేవాణ్ని. పైన పేర్కొన్న రోజు అకస్మాత్తుగా గుర్రాల దండు వచ్చింది. కంసలి కిష్టయ్య ఒక మిద్దె నుండి సమీపంలో నున్న మిద్దెమీదికి దూకబోయి కింద పడ్డాడు. కిందపడి లేవలేని స్థితిలో రజాకారులు కాల్చి చంపి తాడుకట్టి ఈడ్చుకెళ్లడం స్వయంగా చూశాను. మరికొద్ది సేపట్లో మా ఇంటికి కొద్ది దూరంలోనున్న వరిపొలంలో దాచుకున్న పాదూరు జనాపరెడ్డిని గుర్రంపై వచ్చిన పోలీస్ కాల్చి చంపాడు. ఇది మా ఇంటి మిద్దెకంటె గోడ నుండి ప్రత్యక్షంగా చూశాను. ఆనాడు నాకు కల్గిన బాధ ఇప్పటికీ మరువలేను. ఆ తరువాత అనివార్య కారణాల వల్ల జిల్లా వదిలి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నా విద్యాభ్యాసం కొనసాగించాను. 1957లో ఇల్లు చేరాను. పైన పేర్కొన్న పాట నన్ను ప్రజల కోసం, పార్టీ కోసం పని చేయాలనే ఆకాంక్షను రగిల్చింది. పిట్టంపల్లిలో వ్యవసాయం మొదలు పెట్టాను. 1959లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలిపించారు. అప్పటిదాకా పెత్తనం సాగిస్తున్న గ్రామ భూస్వామి అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయాడు. ఈ స్థితిలో ప్రజల ఆకాంక్ష మేరకు కలెక్టరేట్‌లో క్లర్క్ ఉద్యోగం వచ్చినా వదులుకున్నాను.

ఆ మధ్యనే భారత్ - చైనా సరిహద్దు తగాదా రావడం పార్టీలో చీలికలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఆదశలోనే సరిగా సమయం జ్ఞాపకం లేదు. కామ్రేడ్ ఈశ్వరయ్య 'మావో సూక్తులు' అనే పుస్తకం తీసుకుని మా ఇంటికి వచ్చాడు. ఆ పుస్తకం నాకిమ్మని బతిమిలాడి మూడు రూపాయలిచ్చి దాన్ని సొంతం చేసుకున్నాను. దాన్ని అప్పుడింత అప్పుడింత పూర్తిగా చదివాను. పుస్తకం పూర్తిగా చదివిన కొద్ది రోజులకు నక్సల్‌బరి పోరాటంతో పార్టీలో మళ్లీ చీలిక వచ్చింది. ఆ సందర్భంగా రహస్యంగా ఉన్న నాయకులు మా ఇంటికొచ్చి బస చేసి మావో సూక్తుల పుస్తకాన్ని చదివి పంపిస్తామని తీసుకెళ్లారు. తిరిగి నా చేతికి రాలేదు. కానీ అందులోని కొన్ని సూక్తులు నేటికీ నా స్మృహలో మెదులుతున్నాయి.

'ఈ ప్రపంచం మీది, మాది కూడా చివరికి మీది, మీరు ఉదయించి పైకొస్తున్న సూర్యులు, పట్టపగటి ప్రభావం మీది. మాది అస్తమించే దశో అన్న మాటలు ముప్పై సంవత్సరాలు నిండుతున్న నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. నా మీద సామాజికంగా ఎంతో కర్తవ్యమున్నదనిపించింది.

'విప్లవం ఒక విందు కాదు, ఒక వ్యాస రచన కాదు, గోడ మీద బొమ్మ గీయడం కాదు. ఒక బట్ట మీద ఎంబ్రాయడరీతో బొమ్మ కుట్టడం కాదు. విప్లవం పరస్పరం ఘర్షణ క్రియా ప్రక్రియలతో మొదలవుతుంది. హింసతో కూడిన చర్య. దీనితో ఒక వర్గం ఇంకొక వర్గాన్ని సమూలంగా కూలదోస్తుంది' అన్న మావో మాట... గ్రామాల్లో

భూస్వామ్య పెత్తనాన్ని పార్టీ స్వాధీనం చేసుకోవడానికి చోటు చేసుకున్న ఘర్షణలకు వర్తించింది. 1960 నుండి 80 మధ్య జిల్లాలో అనేక గ్రామాల్లో ఆధిపత్య పోరుకు హత్యలు జరిగాయి. ఎందరో కామ్రేడ్లు బలయ్యారు. ఆ తర్వాత సైతం అక్కడక్కడ కామ్రేడ్లు హత్యలకు గురయ్యారు. ఎక్కువ భాగం ఆధిపత్యాన్ని దృష్టిలో పెట్టుకుని జరిగినవే ఈ హత్యలు. 1971లో మా గ్రామంలో మన పార్టీ ఆధిపత్యాన్ని కూలదోయాలనే లక్ష్యంతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాపై హత్యాప్రయత్నం చేసి, తల పగలగొట్టారు. కాని చైతన్యమైన ప్రజలు నేటి వరకూ ఆ గ్రామంలో పార్టీ ఆధిపత్యాన్ని కంటికి రెప్పవలె కాపాడుతున్నారు. హత్యలు, దౌర్జన్యాలు, స్త్రీలపైనా, దళితులపైనా ఏవిధమైన దాడులు జరగకుండా సంరక్షించుకుంటున్నారు.

'రక్తపాతంతో కూడిన రాజకీయమే యుద్ధం, రక్తపాతం లేని యుద్ధమే రాజకీయం', 'యుద్ధం రక్తపాతంతో రాజీని కుదురుస్తుంది. రాజీ చర్చలు రక్తపాతం లేని యుద్ధాన్ని కొనసాగిస్తాయి'. ఈ సూక్తులు నేను ట్రేడ్ యూనియన్‌లో కార్మిక సమస్యలపైన, వారి హక్కులపైన యాజమాన్యాలతో చర్చలు జరిపేటప్పుడు నాకు గుర్తుకొచ్చేవి. జయాపజయాలు ఏమైనా సమస్యల పరిష్కారానికై అత్యధిక ప్రాధాన్యతనిచ్చే వాళ్లం. పరిశ్రమలు మూతపడకుండానూ కార్మిక హక్కులు దెబ్బతినకుండా వ్యవహరించేవాళ్లం.

'మేధావులు తమ స్వీయ మానసిక ధోరణితోనూ, వ్యక్తిగత నిర్ణయాలతోనూ, ఆచరణాత్మకంగాని ఆలోచనలతో..... ప్రత్యక్ష కార్యాచరణకు వెనక ముందాడుతారు. వారిని వారు మానసికంగా శారీరకంగా జనం మధ్యలోకి తోసుకుని, ప్రజా బాహుళ్య విప్లవ పోరాటంలో భాగస్వాములయ్యే విధంగా వారి మెదడును సరిదిద్దుకుని జన బాహుళ్యం కోసం నిర్మాణంగా సేవ చేస్తూ వారిలో ఒకరిగా కలిసిపోగలరు' అన్న మావో సూక్తి నాకు ఎంతగానో ఉపయోగపడింది. మా బంధు వర్గంలోని సంపన్నులతోనూ, బుద్ధి జీవులతోనూ, మమకారం వారితో సవాసం సాన్నిహిత్యం ఉండి మేము బయటపడడానికి దోహదపడింది. జనం మధ్య, వారితో కలిసి అనేక పోరాటాల్లో పాల్గొనడానికి దోహదపరిచింది. ఈ క్రమమే నన్ను రాష్ట్ర కమిటీ వరకూ తీసుకపోగలిగింది.

'మార్క్సిజం, లెనినిజం పిడివాదం కాదు ఇది విశ్వానికంతటికీ వర్తిస్తుంది. మన ఆచరణకు చుక్కాని మాత్రమే' అన్నది నన్ను 1969లో ఉగ్రవాదం నుండి వెనకకు మళ్లించి మార్క్సిస్టు పార్టీలో క్రియాశీలంగా పనిచేసేందుకు దోహదపడింది. ఆనాటి ప్రత్యేక తెలంగాణ వాదానికి వ్యతిరేకంగా పనిచేశాను.

'భూస్వామ్య సమాజంలో మూడు తీర్ల పెత్తనం సామాన్యుడ్ని బాధిస్తుంది. 1. రాజకీయ పెత్తనం 2. సాంప్రదాయక పెత్తనం 3. మత పెత్తనం. వీటితో పాటు స్త్రీలపైన 'పురుష(భర్త) పెత్తనం'. ఈ సూక్తి గ్రామాల్లో ప్రజా సంఘాల్లో పార్టీలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా నడుచుకోవడానికి దోహదపడింది. ముఖ్యంగా పేదలు దళితుల యెడ ఎంతో జాగ్రత్తగా వ్యవహరించేవాళ్లం. ముఖ్యంగా స్త్రీలను ... నేను నా భార్యను కాని, ఏ స్త్రీని కానీ చెయ్యెత్తి కొట్టలేదు. అసభ్య పదజాలంతో దూషించలేదు. ఎవరినైనా గట్టిగా మందలిస్తే నాలో నేను తర్వాత మదనపడే వాడిని. తోటి మిత్రులతో పరిస్థితి వివరించేవాళ్లం.

'మేధావులు తమ స్వీయ మానసిక ధోరణితోనూ, వ్యక్తిగత నిర్ణయాలతోనూ, ఆచరణాత్మకంగాని ఆలోచనలతో..... ప్రత్యక్ష కార్యాచరణకు వెనక ముందాడుతారు. వారిని వారు మానసికంగా శారీరకంగా జనం మధ్యలోకి తోసుకుని, ప్రజా బాహుళ్య విప్లవ పోరాటంలో భాగస్వాములయ్యే విధంగా వారి మెదడును సరిదిద్దుకుని జన బాహుళ్యం కోసం నిర్మాణంగా సేవ చేస్తూ వారిలో ఒకరిగా కలిసిపోగలరు' అన్న మావో సూక్తి నాకు ఎంతగానో ఉపయోగపడింది. మా బంధు వర్గంలోని సంపన్నులతోనూ, బుద్ధి జీవులతోనూ, మమకారం వారితో సవాసం సాన్నిహిత్యం ఉండి మేము బయటపడడానికి దోహదపడింది. జనం మధ్య, వారితో కలిసి అనేక పోరాటాల్లో పాల్గొనడానికి దోహదపరిచింది. ఈ క్రమమే నన్ను రాష్ట్ర కమిటీ వరకూ తీసుకపోగలిగింది.

'అన్నం ముద్ద తర్వాత ముద్ద తిన్నట్లుగా శత్రువుని ఒకరి తర్వాత ఒకరిని ఓడించాలి. అవసరమైతే అంతమొందించాలి. ఒక్కసారే శత్రువుల్నందరినీ అంతమొందించడమంటే పళ్లెంలోని అన్నాన్ని అంతా నోట్లో కుక్కుకోవడానికి పూనుకోవడం లాంటిదే', 'వీలైనంత వరకు శత్రువును ఒంటరి చేయాలి'.

రోజువారీ జీవితంలో భూస్వాములను ఎదిరించడంలో ఈ సూత్రం బాగా ఉపయోగపడింది. ప్రభుత్వ పలుకుబడితో వేలం పాటలో తక్కువ ధరకు ఎక్సైజ్ కాంట్రాక్టు (కల్లు గీతకై గ్రామాలను) పట్టి ఎక్కువ ధరకు కల్లు గీత కార్మికులకు ఇచ్చే సందర్భంగా గీత కార్మికులందరినీ ఒకటి చేసి వారిలో ఉన్న చిన్న పెత్తందార్లను కలుపుకుని వీలైనంత తక్కువ ధరకు దక్కేటట్లు చేశాము. ఈ సందర్భంగా కాంట్రాక్టులందరూ ఒకటి కాకుండా జాగ్రత్త పడేవారం. సకిలం శ్రీనివాసరావు హత్యా రాజకీయాలతో మన కామ్రేడ్స్‌ను హతమార్చేవారి అండగా ఉండేవారు. తుదకు గాదె శ్రీనివాస్‌రెడ్డి హత్య జరిగినప్పుడు కాంగ్రెస్ వారందరినీ కాకుండా శ్రీనివాస్‌రావునే బాధ్యుడ్ని చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా కలెక్టర్, ఎస్పీ సమక్షంలో సమావేశాలు జరిపి అతన్ని బోనులో నిలబెట్టినంత పని చేశాము. ఆ తర్వాత రాజకీయ హత్యలు వెనకపట్టు పట్టినాయి. అప్పుడప్పుడు అక్కడక్కడ కొనసాగుతూనే ఉన్నా ఆ ఉధృతి మాత్రం లేదు.

'నూరు పూలు వికసించనీయండి. నూరు స్వేచ్ఛా భావాలు అభ్యుదయానికి దోహదపడుతాయి' అన్న సూక్తి 1978 తర్వాత సైతం కొత్తవారిని పై స్థానాలకు తీసుకు రావడానికి తోడ్పడింది. మా జిల్లా కార్యదర్శి వివిఎన్ గారు ఎన్నో పరీక్షల్లో నెగ్గిన వారిని ప్రమోట్ చేయడానికి ఇష్టపడేవారు. పై సూక్తితో పాటు సాల్కియా ప్లీనం వెలుగులో నేను ధైర్యం చేసి కొత్తవారికి స్థానం కల్పించి బాధ్యతలిస్తే గాని వారి ప్రతిభ తెలియరాదని, వాదించి అనేక మంది కొత్తవారికి బాధ్యతలు ఇప్పించినాము. అట్టి వారే సిహెచ్. సీతారాములు, నోముల నర్సింహయ్య, నంద్యాల నర్సింహారెడ్డి, బసవయ్య, ఎమ్.వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదగిరిరావు, మొదలగు వారిని బాధ్యతల్లో తీసుకొచ్చాం.

'మన కళలు, సంస్కృతి వర్గాతీతమైనవి కాదు కళ కళ కోసమనేది వట్టిమాట' – దీనితో భారతం, భాగవతం, రామాయణం చదివినంత వరకూ అవి ఒక వర్గ ప్రయోజనానికే ప్రాధాన్యతనిచ్చాయని అర్థమైంది. ఆ వెలుగులోనే నేను రాస్తున్న భావ కవిత్వం ముఖ్యంగా ఉగాది సందర్భంగా రాసేది పీడిత వర్గ సమస్యల్ని ప్రభావితం చేస్తుంది.

'వర్షాలు రావాలంటే తూర్పు గాలో పడమర గాలో ఎక్కువగా వీచాలి. అప్పుడే వర్షం వచ్చే అవకాశమెక్కువ.' 'ఆందోళన ప్రచారాలు ఉధృతమైనప్పుడే పోరాటాలు ముందుకు సాగుతాయి. దీని వెలుగులోనే 1972లో అన్ని అసెంబ్లీ స్థానాలు ఓడిపోయిన తర్వాత రైల్వే సాధనకు పోరాటం నల్లగొండ పట్టణంలో ఇళ్ల భూముల్లకై పోరాటం, కృష్ణా జలాల కోసం పోరాటం, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి జిల్లా కమిటీలో నా వాణి వినిపించడానికి కార్యక్రమాలు చేపట్టడానికి దోహదపడింది. ఆ తోవలోనే శ్రీరాంసాగర్ రెండోదశ సాధనకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ సాధన కోసం పోరాటాలు ఉధృతంగా సాగినవి.

ఇవన్నీ మచ్చుకు కొన్ని మాత్రమే. ఓపిక తగ్గినా నేటికీ ....అభ్యుదయకరమైనవి... దోపిడీ వర్గాలను ఎండగట్టే, సామ్రాజ్యవాద వ్యతిరేకమైన పుస్తకాలు ఎక్కువగా చదువుతున్నాను ★

కవిత్వమ్

నేను నేనుగా...

నేను, నువ్వే నా సమస్తం
నీ కొకటి చెప్పాలని ఉంది. అది నేను, నేనుగా జీవించాలని,
నీ కొకటి జీవితంలో ఉత్థాన, పతనాలుంటాయని తెలుసు,
జీవన గమనంలో మిత్రులే, శత్రువులౌతారని, ఒక్కోపరి
శత్రువులే, మిత్రులౌతారని కూడా తెలుసు.
కోరికల కంతముండదని, మనిషి ఆశా జీవని,
ఓటమి, గెలుపులు సహజమని తెలుసు.
ఆడంబరాలకు అతీతంగా
నిరాండబరానికి చేరువగా, నేను, నేనుగా బతకాలని వుంది.

నాకు గుక్కెడు సంతోషాన్ని తాగేప్పడే తెలుసు.
గుండెడు విషాదాన్ని మోయాల్సి వస్తుందని, కార్య నిర్వహణలో
ఎలాంటి ప్రలోభాలకు లోనవకూడదని,
ధన సముపార్జనే లక్ష్యం కాకూడదని సుదీర్ఘకాలంలో
వాటి ఫలితాలు నిష్ప్రయోజనాలని నీటి బుడగలు వంటివని, ముందే తెలుసు.

ఎవరికైనా 'జీవితం ఒక్కటే'
చచ్చినవాడు తిరిగిరాడని, అందుకే బ్రతికినంత కాలం,
నీతితో, నిజాయితీతో, నిస్వార్థంగా
నేను, నేనుగా జీవించాలని వుంది.

చంద్రోదయం కోసం చకోరాలు నిరీక్షించినట్లు
కడిగిన ముత్యంలా, ఎప్పటికప్పడు
పుట్టుకొస్తాను, నేను కొత్తగా అను నిత్యం
అప్పడూ "నేను నేనుగా" నే జీవించాలనేదే
నా గాఢాభిలాష.

- ఆర్. భూపాల్ రెడ్డి

వలసపోయిన తల్లి

మా వేశం ప్రత్యేకం
మా రూపం ప్రత్యేకం
మా సంస్కృతి ప్రత్యేకం
కలయికలు అసంభవం
మనుగడలు అసాధ్యం
గాడి తప్పిన గొంతుక ఘోష
అలసిన నాశరీరం నిద్రకు
జారుకుంది
తడిసిన నాశరీరం ఉలిక్కిపడి
లేచింది
చాపలా పరుచుకున్న రక్తం
తడిమిన చేతికి అంటుకుంది
ధ్వంసించిన హింసాకాండ
పెచ్చరిల్లిన మారణకాండ
మాతృభూమిపై ఉగ్రవాద కరాళనృత్యం
ఒక నడక అభిముఖంగా నిలిచింది
తరమబడ్డాను వెనకబడ్డాను
వెనకెనకే నడుస్తున్నాను
సమైక్యత వద్దు వేర్పాటు ముద్దు
నానేల నాకు పంచండి ఇవిగో హద్దులు ఇవిగో రేఖలు
మాతృగడ్డను భాగిస్తూ
ఎలుగెత్తిన గొంతుక వినువీధికి ఎగిసింది!
నాదికాని నాదేశంలో నడుస్తున్నాను
వలసపోయిన తల్లి భారతిని వెతుకుతున్నాను!

మాతృగడ్డపై నడుస్తున్నాను
హిమాలయం హిందు మహాసముద్రం
అరేబియా బంగాళాఖాతం
కౌగిట్లో ముద్దుబిడ్డ నాదేశం
ద్వీప కాల్వాలకే దీపం
భిన్నత్వంలో ఏకత్వం
ఏకత్వంలో భిన్నత్వం
బహు భాషల సంయోగం
బహుసంస్కృతుల సాంగత్యం జీవ నదులు వన సంపదలు
మలయమారుతాలు హరిత విల్లవాలు
శాంతి రాగాలు అహింసా బోధనలు
శిల్ప కళా నైపుణ్యాలు చిత్రకళా సౌందర్యాలు
తరగని రత్న గర్భ నాదేశం
ఒక నడక ముఖాముఖి నిలించింది
పరభాషకు ప్రవేశం లేదు

- అడిగోపుల వెంకటరత్నమ్

స్వేచ్ఛ - మనుగడ

యుగయుగాల జీవన పయనంలో
స్తబ్దుగా చరిత్రలో చరిత్రగా
చెదరని భావమై దరిచేరని తారయై
కార్మిక కర్షక స్వేదమై
ధన సమాజ పునాదియై
కుల, మత, వర్గ పోరాటాలకు పాదుయై
నీతిలేని నేతల నోటి వాగ్దానమై
రాత మారని పేదల బతుకుల చీకటి కోణమై
రాచరిక, రాజ్యాంగ పీఠికల్లో సమాధియై
సామ్యవాదులకు ఆయువై
చరిత్ర మాటునే నూతన చరితకు బాటలు
వేస్తూ
మానవ 'స్వేచ్ఛ' మనుగడ సాగిస్తున్నది

- రవికుమార్

మనసు దోచే మసాలా దోసెలు

చనా మసాలా దోసె

కావాల్సిన పదార్థాలు :

శనగలు - రెండు కప్పులు, బే ఆకు - ఒకటి, టీ పొడి (పల్చని వస్త్రంలో కట్టి వుంచాలి) - టీ స్పూన్, ఉల్లిపాయ - ఒకటి, అల్లం - అరంగుళం ముక్క, వెల్లుల్లి రేకలు - రెండు, పచ్చిమిరపకాయలు - రెండు, దాల్చిన చెక్క - అంగుళం ముక్క, యాలక్కాయ - ఒకటి, జాజికాయ - ఒకటి, మిరియాలు - ఆరు, లవంగాలు - నాలుగు, జీలకర్ర - అర టీ స్పూన్, పసుపు - పావు టీ స్పూన్, కారం- అర టీ స్పూన్, ధనియాలపొడి - ఒక టీ స్పూన్, టొమేటోలు - రెండు, గరం మసాలా - అర టీ స్పూన్, ఉప్పు - తగినంత, నూనె - రెండు టేబుల్ స్పూన్లు



తయారుచేసే పద్ధతి :

శనగల్ని ఓ రాత్రంతా ఎక్కువ నీరు పోసి నానబెట్టుకోవాలి. కడిగేసి బే ఆకు, టీ కట్టిన మూటతోపాటుగా నాలుగైదు విజిల్స్ వచ్చేవరకు కుక్కర్‌లో ఉడికించాలి. ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరపకాయ, దాల్చినచెక్క, యాలక్కాయ, జాజికాయ, మిరియాలు లవంగాలు అన్నీ మెత్తగా రుబ్బుకోవాలి. అడుగు మందంగా గల పాన్‌లో నూనె వేడిచేసి, జీలకర్ర వేయాలి. చిటపటలాడాక, పేస్ట్ కలిపి ఉడికించాలి. పసుపు, కారం, ధనియాలపొడి, ఉప్పు వేసి కలియబెట్టి నూనె అంచులవీడేవరకు ఉడికించాలి.

తరిగిన టొమేటో ముక్కలు వేసి ఉడికించాలి. ఈ మిశ్రమాన్ని శనగలకు కలపాలి. మరోసారి ఒక్క విజిల్ వచ్చేవరకు వుంచి తీసేయాలి. గరం మసాలా జల్లుకోవాలి. దోసెపిండి పెనంపై పరిచి, ఈ మిశ్రమం నడుమ వుంచి చుట్టేయాలి. వేడివేడిగా సాంబారుతో కలుపుకుని తింటే రుచిగా వుంటాయి.

పనీర్ మసాలా దోసె

కావాల్సిన పదార్థాలు:

బియ్యం- ఒక కప్పు, ఉడికిన బియ్యం - ఒక కప్పు, పచ్చిమిరపకాయలు -రెండు, కొత్తిమీర తురుము -ఒక టీ స్పూన్, బిగుతుగా వున్న పనీర్ -ఓ కప్పు, నూనె - వేపేందుకు సరిపడా, ఉప్పు -తగినంత.

తయారు చేసే పద్ధతి:

ముడిబియ్యం, ఉడకబెట్టిన బియ్యం రెంటినీ కలిపి రెండు గంటలపాటు నానబెట్టాలి. తరువాత రెండింటినీ కలిపి రుబ్బి పేస్ట్‌గా తయారు చేసుకోవాలి. అవసరం అనిపిస్తే రుబ్బే సమయంలో కొంచెం ఉప్పును కూడా కలపవచ్చు.

పనీర్, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము, బియ్యంపిండిలో బాగా కలియబెట్టాలి. పెనం వేడిచేసి పెద్ద గరిటెలోనికి పిండిని తీసుకుని చుట్టూ తిప్పుతూ గుండ్రంగా వెయ్యాలి. కొంచెం పల్చగా, మందంగా వుండేలా పిండిని వ్యాపింపజేయాలి. నలుమూలలా నూనెవేసి నెమ్మదిగా వేయించాలి. సన్నని సెగపై దోసెను లాగిస్తుంటే మరి అమృతప్రాయంగా వుంటుంది.

గమనిక : దోసె పుల్లగా వుంటే బాగుంటుందనుకునేవారు, దోసెపిండిని 4 గంటలపాటు వేరుగా వుంచి కొంచెం పుల్లదనం చిహ్నాలు కనబడగానే పనీర్ కలపాలి. కావలిస్తే పనీర్ మసాలా మిశ్రమాన్ని వేరుగా తయారుచేసి కలపవచ్చు.

మసాలా తయారీకి కొద్దిగా నూనెవేసి నీరుల్లిపాయల ముక్కలు (లేదా) 1/4 చెంచా జీలకర్ర వేసి బాగా వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు గోధుమవర్ణం రాగానే చిటికెడు పసుపు, 50 గ్రాముల మసాలా అయిన పనీర్ రుచికి నచ్చే పరిమాణంలో ఉప్పు కలిపి మొత్తాన్ని ఒకసారి వేపాలి. ఆఖరున అరచెంచా పనీర్ మసాలాపౌడర్ లేక కొత్తిమీర ఆకులువేసి పొయ్యిపై నుంచి దింపాలి.



ఎగ్ మసాలా దోసె

కావాల్సిన పదార్థాలు

దోసెపిండి - అరకిలో, గుడ్లు - నాలుగు, ఉల్లిపాయ - ఒకటి, వెల్లుల్లి రేకలు - నాలుగు, అల్లం - అరంగుళం ముక్క, కారం - అర టీస్పూన్ ధనియాల పొడి- టీ స్పూన్, గరం మసాలా- అర టీస్పూన్, టొమేటో పూరీ - 3 స్పూన్లు, వెజిటబుల్ ఆయిల్ - ఒక కప్పు బఠాణీలు (ఉడికించాలి) - కొంచెం, కొత్తిమీర - సగం కట్ట, ఉప్పు- తగినంత

తయారుచేసే పద్ధతి

దోసె : నాన్‌స్టిక్ పాన్ వేడిచేసి కొద్దిగా నీరు, పిండి జల్లాలి. పొడి వస్త్రంతో తుడిచేయాలి. ఓ గరిటె పిండిపోసి పరవాలి. అన్నివైపులా కొద్దిగా నూనె పోసి దోసెను ఎర్రగా రెండు వైపులా దోరగా కాల్చుకోవాలి.

ఫిల్లింగ్‌కోసం



గుడ్డు ఉడికించి ఒలిచి పక్కన వుంచుకోవాలి. ఉల్లి, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిరపకాయలు మెత్తగా రుబ్బుకోవాలి.

మూకుడులో నూనె వేడిచేసి ఈ పేస్టును బంగారువన్నె వచ్చేవరకు వేయించాలి. మిగతా మసాలా పదార్థాలువేసి ఓ నిమిషం వేయించాలి. టొమేటో పూరి కూడా కలిపి, నూనె అంచుల వెంబడి వదిలే వరకు ఉడికించాలి. ఓ కప్పు నీరుపోసి, పొడి పొడిగా అయ్యేవరకు ఉడికించాలి.

ఉడికించి వుంచుకున్న బఠాణీలు, కట్ చేసిన గుడ్డుముక్కలు వేసి మరో కప్పు నీరు పోసి సన్నని సెగపై పదినిమిషాలు ఉడికించాలి. కొత్తిమీర జల్లుకోవాలి. దోసె మధ్యలో ఈ మిశ్రమం వుంచి దోసెను చుట్టాలి. సాంబారు లేదా కొత్తిమీర చట్నీతో తింటే రుచిగా ఉంటాయి.

పిండి తయారీకి: ఒక కప్పు బియ్యం, ఒకకప్పు ఉప్పుడు బియ్యం, ఒక కప్పు మినప్పప్పులతో దోసెలపిండి తయారు చేసుకోవాలి (అన్ని దోసెలకూ ఇంతే).

అభ్యుదయ దర్శక తిలకుడు!

- తెర

తెలుగు సినిమా దర్శక నిర్మాతలలో కొల్లిపర బాలగంగాధర తిలక్‌ది ఒక ప్రత్యేకమైన బాణీ. మూర్తీభవించిన అభ్యుదయ వాది, సహృదయ మిత్రుడూ, నిరంతర క్రియాశీల కళాకారుడు ఆయన. స్వయానా స్వాతంత్ర్య యోధుడు, సామ్యవాద భావుకుడు. తెలుగు తెరపై అనేకానేక సాహసాలు చేసిన ప్రముఖ ప్రయోక్త.

1926లో సంక్రాంతి పండుగ నాడు పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరులో సంపన్న రైతు కుటుంబంలో తిలక్ పుట్టారు. తండ్రి వెంకటాద్రి స్వాతంత్ర్య యోధుడుగా జన ప్రియుడైన పెద్ద మనిషి. బడి చదువుల నాటినుంచే తిలక్‌కు కూడా స్వాతంత్ర్య పోరాట చైతన్యం పట్టుపడింది. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా రైలు పట్టాల తొలగింపు లాంటి పనులు చేసి జైలుకెళ్లారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాక ఆయనకు రకరకాల సామాజిక నేపథ్యాలను మరింత దగ్గరగా చూసే అవకాశం కలిగింది. మరణశిక్ష పడిన ఖైదీల కారాగారాల నుంచి వినిపించే రోదనలు ఆయనను తల్లడిల్ల జేసేవట. ఇంకో వైపున ఆయన స్వగ్రామానికి చెందిన దళిత వర్గాల ఖైదీలు తిలక్ కుటుంబ గౌరవాన్ని బట్టి తాము చేసిన బీడీలు అమ్మి వచ్చిన డబ్బుతో ఆయనకు రొట్టెలు కొనిచ్చేవారట. ఆయన జైలులో వుండగానే ప్రభుత్వం ఆస్తిని కూడా జప్తు చేస్తానంటూ హడావుడి చేసింది.

తిలక్ జైలు నుంచి విడుదలయ్యాక రాజమండ్రి నుంచి దెందులూరుకు కాలి నడకన చేరుకున్నారు. స్వగ్రామం చేరాక కమ్యూనిస్టు పార్టీ కేంద్ర పత్రిక 'పీపుల్స్ వార్' పంపిణీ చేస్తూ పోరాట స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి సలిపారు. ముదిగొండ జగ్గన్న ప్రోత్సాహంతో ప్రజానాట్యమండలి వైపు ఆకర్షితులైనారు. నాటకాలు వేస్తూ డప్పు మోగిస్తూ గ్రామాల్లో సంచరించేవారు.

ఈ నేపథ్యంలోనే తన మేనమామ ప్రసిద్ధ దర్శక నిర్మాత ఎల్.వి.ప్రసాద్‌ను కలుసుకోవడం తిలక్ జీవితాన్ని మలుపు తిప్పింది. వాస్తవానికి బొంబాయిలో వుంటున్న ఎల్వీప్రసాద్‌ను కలుసుకోవడానికి తీసుకువెళ్తున్నప్పుడే తిలక్ విజయవాడలో ఆగిపోయారు. చండ్ర రాజేశ్వరరావును కలిసి డాంగేకు పరిచయం చేస్తూ లేఖ రాయించుకున్నారు. అక్కడ వ్యాపారం చేస్తూనే కళలపై పట్టు పెంచుకున్నారు. పీపుల్స్ థియేటర్‌లో చేరి బలరాజ్ సహానీ వంటివారితోనూ గొప్ప నర్తకులైన ఉదయ శంకర్ అమలలతోనూ బాగా సాన్నిహిత్యం పెంచుకున్నారు. ఎల్వి ప్రసాద్1945లో 'గృహ ప్రవేశం' చిత్ర దర్శకత్వం చేపట్టడంతో ఆయనతో కలసి మద్రాసు వచ్చారు. సినిమా ఎడిటింగ్‌లో ఎం.వి.రాజన్ దగ్గర, దర్శకత్వంలో మామయ్య దగ్గర శిక్షణ పొందారు. ఆ శిక్షణ ఫలితంగానే ఆయన ఉదయ శంకర్ 'కల్పన' అంతర్జాతీయ వెర్షన్‌ను ఎడిట్ చేశారు. నవయుగ వారు 1954లో 'జ్యోతి' అనే చిత్రం తీస్తుండగా విభేదాలు పెరిగి శ్రీధర్ దాని దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అవసరార్థం తిలక్ ఆ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించి కొన్ని మంచి సన్నివేశాలు రూపొందించారు. ఆ చిత్రం తోనే దర్శకుడుగా ఆయన పేరు కూడా తెరపై కనిపించింది.

అయితే తన భావాలకు తగినట్టు తీసుకునే ఉద్దేశంతో అనుపమ చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి 'ముద్దుబిడ్డ' చిత్రం తీశారు. శరత్ బాబు నవల 'బిందుగారబ్బాయి' ఆధారంగా తయారైన ఈ చిత్రంలో జమున జగ్గయ్య ప్రధాన పాత్రలు ధరించారు. తర్వాతి కాలంలో తిలక్ సమస్యాత్మక ఇతివృత్తంతో 'ఎంఎల్ఎ' చిత్రం తీశారు. 'ఇదేనండీ ఇదేనండీ భాగ్యనగరం, నమో నమో బాపూ మాకూ న్యాయ మార్గమే చూపు' వంటి ఈ చిత్ర గీతాలు బాగా దాదాపు జాతీయ గీతాల్లా నిల్చిపోయాయి. ప్రసిద్ధ గాయని ఎస్.జానకి 'నీ ఆసా అడియాస చేయి జారే మణిపూస' పాటతో రంగప్రవేశం

చిత్రాల సంగతి అటుంచితే తిలక్ క్రియాశీలత మరింత గొప్పది. ఆయన సామాజిక నిబద్ధతతో ప్రజాజీవితంలోనూ పాల్గొంటూ వచ్చారు. మత సామరస్యం, జాతీయ సమైక్యత వంటి విషయాలతో పాటు భారత చైనా స్నేహసంబంధాల పెంపుదల కోసం కూడా విశేషమైన కృషి చేశారు. వామపక్ష భావాలకు చేరువగా వుండటమే గాక చిత్ర పరిశ్రమలోనూ సాంకేతిక నిపుణులను ఇతరులను కార్మికులను సంఘటితపర్చి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసేవారు. సారా వ్యతిరేక ఉద్యమం, తెలుగు భాషా పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో ముందు నిలిచారు. శ్రీశ్రీకి బాగా సన్నిహితులుగా వున్నవారిలో ఆయనొకరు. కమ్యూనిస్టు అభిమానిగా వుండటమే కాక తీసిన చిత్రాల్లోనూ వ్యక్తిగత కృషిలోనూ ఆ ఆశయాలకు నిబద్ధుడైనందునే తిలక్ పరిశ్రమలోనూ సమాజంలోనూ రాజకీయ వర్గాలలోనూ గౌరవం పొందారు. రాష్ట్ర ప్రభుత్వం బిఎన్‌రెడ్డి పేరిట ప్రవేశపెట్టిన అవార్డును తొలిసారి ఆయనకే ఇచ్చి గౌరవించింది.



ఈ నేపథ్యంలోనే తన మేనమామ ప్రసిద్ధ దర్శక నిర్మాత ఎల్.వి.ప్రసాద్‌ను కలుసుకోవడం తిలక్ జీవితాన్ని మలుపు తిప్పింది. వాస్తవానికి బొంబాయిలో వుంటున్న ఎల్‌విప్రసాద్‌ను కలుసుకోవడానికి తీసుకువెళ్తున్నప్పుడే తిలక్ విజయవాడలో ఆగిపోయారు. చండ్ర రాజేశ్వరరావును కలిసి డాంగేకు పరిచయం చేస్తూ లేఖ రాయించుకున్నారు. బొంబాయి చేరాక పీపుల్స్ థియేటర్‌లో చేరి బలరాజ్ సహానీ వంటివారితోనూ గొప్ప నర్తకులైన ఉదయ శంకర్ అమలలతోనూ బాగా సాన్నిహిత్యం పెంచుకున్నారు. ఎల్‌వి ప్రసాద్1945లో 'గృహ ప్రవేశం' చిత్రం చేపట్టడంతో ఆయనతో కలసి మద్రాసు వచ్చారు. సినిమా ఎడిటింగ్‌లో ఎం.వి.రాజన్ దగ్గర, దర్శకత్వంలో మామయ్య దగ్గర శిక్షణ పొందారు.ఆ శిక్షణ ఫలితంగానే ఆయన ఉదయ శంకర్ 'కల్పన' అంతర్జాతీయ వెర్షన్‌ను ఎడిట్ చేశారు. నవయుగ వారు 1954లో 'జ్యోతి' అనే చిత్రం తీస్తుండగా విభేదాలు పెరిగి శ్రీధర్ దాని దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అవసరార్థం తిలక్ ఆ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించి కొన్ని మంచి సన్నివేశాలు రూపొందించారు. ఆ చిత్రం తోనే దర్శకుడుగా ఆయన పేరు కూడా తెరపై కనిపించింది.

చేసింది ఈ చిత్రంలోనే. రంగ స్థల నటుడు రమణమూర్తి ఈ చిత్రంలోనే రెండో కథానాయకుడిగా పరిచయమైనారు. అత్తా కోడళ్ల సంబంధాలపై ఎక్కువ పెట్టిన హాస్యంతో 'అత్తా ఒకింటి కోడలే' చిత్రం 1958లో వచ్చింది. ఈ చిత్ర ప్రచారం కోసం కార్టూన్‌లకు వాడుకోవడం అప్పట్లో పెద్ద ప్రయోగం. ఈడూజోడు చిత్రం తర్వాత హిందీలో అశోక్ కుమార్‌తో తీశారు బాంబేటాకీస్ వారి ఝూలా ఆధారంగా 1965లో 'ఉయ్యాల జంపాల' జగ్గయ్య కృష్ణకుమారిలతో తీశారు. ప్రసిద్ధమైన 'కొండగాలి తిరిగింది-గుండె వూసులాడింది' అన్న ఆరుద్ర పాట ఈ చిత్రంలోదే. పెండ్యాల సంగీతంలో ఆరుద్ర రచన తిలక్ నిర్దేశకత్వంలో ఇలాంటి ఆణిముత్యాలెన్నో వున్నాయి. 1968లో పేదలకూ ధనికులకూ మధ్య అంతరం ఇతివృత్తంగా 'పంతాలు పట్టింపులు' చిత్రానికి కేవలం దర్శకత్వ బాధ్యతలు మాత్రమే నిర్వహించారు. 'చిట్టి తమ్ముడు' కూడా ఈ కోవలోదే. హిందీలోనూ 'చోటీ బహు, కంగన్' చిత్రాలకు దర్శకత్వం నిర్వహించి మెప్పు పొందారు. 'ఈడుజోడు' తెలుగులోనూ, హిందీలోనూ తీశారు.

1974లో దేశంలో ఇందిరా గాంధీపై అసంతృప్తి ప్రజ్వరిల్లుతూ ప్రజాఉద్యమాలు రగులకొంటున్న తరుణంలో తిలక్ భూమికోసం స్ఫూర్తిదాయకంగా తీశారు. ఈ చిత్రం టైటిల్స్‌లోనే భూమికోసం భుక్తి కోసం సాగే రైతుల పోరాటం అన్న శ్రీశ్రీ పాటతో గతంలో సాగిన పోరాటాల వివరణ జతచేశారు. తిలక్ సోదరుడు రామనర్సింహారావు నక్సలైట్ ఉద్యమంలో చనిపోయారు. ఆయనకు అంకితమిచ్చిన ఈ చిత్రంలోనూ ఆ ఛాయలు చాలా వుంటాయి. అయితే చివరకు కాంగ్రెస్ సిపిఐల ఉమ్మడి ర్యాలీతో చిత్రం ముగుస్తుంది! ఇందులో గుమ్మడి ధరించిన పాత్ర సుబ్బారావు పాణిగ్రాహి నమూనాలో వుండగా దానికి శ్రీశ్రీ రాసిన 'ఎవరో వస్తారని ఏదో చేస్తారని...' అన్న పాట ఘంటసాల గానంతో ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. అలాగే సుంకర చిత్ర రచనతో పాటు పల్లెటూరి పేదరైతా ఆయన పాటను కూడా వాడుకున్నారు. అశోక్ కుమార్ తెలుగులో నటించడం ఒక విశేషమైతే జగ్గయ్య ముఖ్యపాత్ర ధరిస్తూ అశోక్ కుమార్‌కు డబ్బింగ్ చెప్పడం పెద్దగా నప్పలేదు. హాస్య ప్రధానమైన నటుడు చలం విప్లవ వీరుడుగా కనిపించడం మరో ప్రత్యేకత. ఎమర్జన్సీ కాలంలోనే తిలక్ 'కొల్లేటికాపురం' విడుదలైంది. కొల్లేటి ప్రకృతి రమణీయతకు ప్రజల సమస్యలు జోడించిన ఈ చిత్రం కూడా ఒక ప్రయోగమే. ఆయన ఆఖరుగా గోపీచంద్ కథతో 'ధర్మవడ్డీ' చిత్రం తీశారు గాని కాలానుగుణ్యత, కథలో గజిబిజి వల్ల పెద్దగా ఆకట్టుకోలేకపోయింది.

చిత్రాల సంగతి అటుంచితే తిలక్ క్రియాశీలత మరింత గొప్పది. ఆయన సామాజిక నిబద్ధతతో ప్రజాజీవితంలోనూ పాల్గొంటూ వచ్చారు. మత సామరస్యం, జాతీయ సమైక్యత వంటి విషయాలతో పాటు భారత చైనా స్నేహసంబంధాల పెంపుదల కోసం కూడా విశేషమైన కృషి చేశారు. వామపక్ష భావాలకు చేరువగా వుండటమే గాక చిత్ర పరిశ్రమలోనూ సాంకేతిక నిపుణులను ఇతరులను కార్మికులను సంఘటితపర్చి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసేవారు. సారా వ్యతిరేక ఉద్యమం, తెలుగు భాషా పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో ముందు నిలిచారు. శ్రీశ్రీకి బాగా సన్నిహితులుగా వున్నవారిలో ఆయనొకరు. శ్రీశ్రీ శత జయంతి ప్రారంభ సభకు హాజరైన తిలక్ ఈ రచయితనే ఫోన్ చేసి మరీ పిలిపించుకున్నారు. మిత్రుడు వొర ప్రసాద్, నేను కలిసి వెలితే శ్రీశ్రీకి సంబంధించిన పాటల ఆడియో క్యాసెట్ ఇచ్చి చాలా కబుర్లు చెప్పారు. అనేక జ్ఞాపకాలు పంచుకున్నారు. ఆయనది విమర్శనాత్మక దృక్పథమని అర్థమయింది. కమ్యూనిస్టు అభిమానిగా వుండటమే కాక తీసిన చిత్రాల్లోనూ వ్యక్తిగత కృషిలోనూ ఆ ఆశయాలకు నిబద్ధుడైనందునే తిలక్ పరిశ్రమలోనూ



సమాజంలోనూ రాజకీయ వర్గాలలోనూ గౌరవం పొందారు. రాష్ట్ర ప్రభుత్వం బిఎన్‌రెడ్డి పేరిట ప్రవేశపెట్టిన అవార్డును తొలిసారి ఆయనకే ఇచ్చి గౌరవించింది. జయప్రద వంటి నాయికనూ జానకి వంటి గాయనిని మాత్రమే గాక ఎందరో అభ్యుదయ కళాకారులను కవులు రచయితలనూ ఆయన తెలుగు తెరకు పరిచయం చేశారు. అవకాశాలు కల్పించి ప్రోత్సహించారు. ఎనిమిది పదులు పైబడిన వయస్సులోనూ ఉత్సాహంగా చురుకుగా అనేక రకాల కార్యక్రమాలకు హాజరవుతుండే తిలక్‌కు ఎనభై ఏళ్లకు పైనే వున్నాయని చాలామందికి తెలియదు. ఆయన చిత్రాల ఉత్తేజం కూడా అలాగే పదిలంగా నిలిచి వుంటుంది. ✶

సీరియల్

ఒకసారి నాకు సుస్తీ చేసింది. పనిచేయలేక ఒక పూట సెలవు పెట్టానుకూడా. ట్రాయ్ నా దగ్గరే వుండి పోయాడు. ఏదో కంగారు, ఆతృత ఆయన మనసును ఆవరించాయి. ప్రమాదకరమైన జబ్బుతో నేను మంచం పట్టినట్లు మందులనీ, మాకులనీ కాలుకాలిన పిల్లివలె చెడతిరిగాడు. నన్ను జాలితో ఆదరించాడు, అమ్మవలె నన్ను చూసుకున్నాడు.

రాత్రి పొద్దుపోయిన తర్వాత లేచి నాకు నిద్ర పట్టేందుకు వీలుగా విసురుతూ కూర్చున్నాడు. అంతకు ముందు రోజు నేను స్నానం చేసేందుకు బయటకు వెళ్ళే ముందు చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఒక బకెట్టునిండా నీళ్లు తోడి ఇంటికవతలవైపు వాకిలి దగ్గరకు తెచ్చాడు.

వియత్నాం వీరుడు
ఎన్గుయెన్ వాన్ ట్రాయ్

మొదటి భాగం

ఆ రోజు 1964 మే, 10వ తేదీ, ఆదివారం ఉదయం రాత్రంతా ఇంటికి రాలేదు ట్రాయ్. మనోవ్యథ నన్ను పెనవేసుకొని పీడిస్తోంది. ఇంతకు ముందు ఏ సెలవు రోజునా లేనంత అధికంగా ఆరోజు ఆయన కోసం ఆదుర్దాతో ఎదురు చూశాను.

వివాహం అయినప్పటి నుంచీ నేటి వరకు మా బంధువుల దగ్గరకెళ్ళి చూడనేలేదు. నా తల్లిదండ్రులు ఉత్తరాదివాళ్లు. హుడాంగ్ రాష్ట్రంలో ధువాంగ్‌టిన్ జిల్లా వున్నది. ఆ జిల్లాలోనిది వాన్ గియాప్ గ్రామం. తోటి గ్రామస్తులతో కలిసి కొన్ని దశాబ్దాల కిందట దక్షిణాదికి వచ్చి వారు స్థిరపడ్డారు.

పారంపర్యంగా వస్తోన్న తమ ఆచార సాంప్రదాయాలను పట్టింపుగా ఆచరిస్తుండేవాళ్లు. వివాహం జరిగిన మరుసటి రోజు వధూవరులు తప్పకుండా తమ పాత చుట్టపక్కాలను చూసి రావడం వారి సాంప్రదాయాల్లో ఒకటి.

మాకు వివాహమై వారాలు గడిచాయి. సాంప్రదాయం ప్రకారం బంధువులను చూడనేలేదు. అందుకు ఏదో ఒక సాకు చూపేవాడు ట్రాయ్. ఆ ఆదివారం కూడా మళ్ళీ ఏదో సాకు చెప్పడూ? నేను నిజంగా చాలా బాధపడ్డాను. ఈ రోజు ఒక్కపూట అయినా ఆయనకు వీలుపడకుండా ఏ ముఖ్యమైన పని వచ్చి అడ్డుపడుతుందో!

ఇద్దరం పరస్పరం గాఢంగా ప్రేమించుకున్నాం. జరగబోయే మా పెళ్ళిని గూర్చి ప్రతినిత్యమూ ఆయన సంతోషానికి అంతంటూ వుండేది కాదు. జీవితంలో అత్యంత సంతోషదాయకమైన రోజు అది అని ఆయన అనుకున్నాడు. ఆయన ఇలా చెప్పేవాడు.

'అత్యంత సంతోషకరమైన రోజు వివాహ మహోత్సవ దినం ఒక్కటే. అది ఒక పర్వదినం. జనం విరివిగా కోలాహలంగా వచ్చి సందడిచేసే రోజు అది ఒక్కటే. తర్వాత మన ప్రయాణాలూ చుట్టపక్కాలను చూసి రావడాలు.'

మా పెళ్ళి రోజు వచ్చింది. కానీ ఆయన అన్నట్టు ఏమీ జరగలేదు. కనీసం తల వెంట్రుకలు గూడా కత్తిరించుకోలేదాయన.

పెళ్ళి అయింతర్వాత కూడా పని నుంచి ఆలస్యంగా ఇంటికి వచ్చేవాడు. బాగా పొద్దుపోయిం తర్వాత రకరకాల పటములు తయారుచేసుకుంటూ వుండేవాడు.

ఒకరోజు నన్ను ఒక స్నేహితుని ఇంటికి తీసుకెళ్ళాడు. పెరటిలో చేరి ఇద్దరూ ఎడతెగకుండా మాట్లాడుకుంటున్నారు. అంతసేపు బిక్కు బిక్కుగా ఒక్కదాన్నే కూర్చున్నాను. చదరంగం ఆటగాళ్ళు పావులను అటూ ఇటూ మార్చుతున్నట్లు నేను చిన్న చిన్న రాళ్ళను కదిలించి ఎగరేసుకుంటూ

కథనం: ఫాన్-థి-కుయేన్

ఆంధ్రానువాదం: పాటూరి రామయ్య

ఉండిపోయాను.

ఒకసారి ఆయనతో యిలా అన్నాను.

'మీరు పూర్తిగా మానసిక బాధతో కుంగిపోతున్నట్లు కనబడుతున్నారు'.

'ఒక ఎలక్ట్రికల్ యంత్రం రిపేరు చేయమని యజమాని ఒక పని అప్పగించాడు. అది చిక్కులతో కూడినపని. దాన్ని రిపేరు చేయడానికి ఎలాంటి ఆలోచన తట్టలేదు' అన్నాడు.

పెళ్ళినాటి ఉంగరం ఆయన వేలికి కనపడలేదు. దాని మీద 'క్యు' అక్షరం ఉన్నది. నిండు పూర్ణమినాడు వచ్చిన నూతన సంవత్సరం పండుగ రోజు ఆయనకు ఈ ఉంగరం యిచ్చాను. ఇస్తోన్నప్పుడు నిజంగా ఆనందాతిశయంతో చకితుడై పోయాడు. అది ఒక పవిత్రమైందిగా స్వీకరించాడు గానీ లేక మరే ఇతర పరిస్థితులలోనైనా ఇది తన వేలి నుండి విడివడదని గట్టిగా చెప్పాడు. దాన్ని వేలిచుట్టూ తిప్పుతూ అర్ధ పరియాచకంగా ఇలా అన్నాడు.

"ఈ ఉంగరం నా చేయి వదలిపోదు. పనిచేస్తూన్నప్పుడూ, ఏదైనా ప్రమాదవశాత్తూ వేలు తెగిపడిపోతే తప్ప".

మా వివాహానికి ముందు నన్ను అమితంగా

ప్రేమించాడు. నా కోసం పిచ్చిపట్టిన మాదిరి కనపడేవాడు. ఆయన బంధువులకు సంబంధించిన ఒక అమ్మాయిని నాకు పరిచయం చేశాడు. ఆమె కూడా నేను పనిచేస్తున్న ఫ్యాక్టరీలోనే పని చేస్తోంది.

ప్రతి మధ్యాహ్నం పనిలోంచి ఇంటికి వచ్చేటపుడు నా కోసం వేచివుండేవాడు. ఎంత ఎండైనా, వానైనా లెక్కచేయకుండా వేయి కళ్ళతో ఎదురు చూస్తుండేవాడు.

ఒకసారి తన స్వగ్రామం వెళ్ళాడు. రెండు వారాలు మాత్రమే అక్కడ గడిపాడు. ఆ రెండు వారాల వ్యవధిలో నాకు రెండు పొడవాటి ఉత్తరాలు రాశాడు. ఈ రెండు వారాల మా ఎడబాటు ఎన్నో సంవత్సరాలు వేదనతో భరిస్తోన్నట్లు ఆ లేఖల్లో చిత్రించాడు. ఆ ఉత్తరాలు చదువుకోవడమంటే నాకెంతో అభిలాష. హృదయపూర్వకంగా ప్రతి పంక్తీ చదివి అర్థం చేసుకునేదాన్ని.

మధురమైన ఆయన హృదయం పొందగలిగినందుకు నా అంతరంగాన ఎంతో గర్వించేదాన్ని. ఆయన విశ్వాసపాత్రుడు. నన్ను గాఢంగా ప్రేమించాడు. అందుచేత మా కుటుంబం ఆయన్ను చాలా గౌరవించేది.

కొంతమంది నన్ను పెళ్లాడాలని కోరుకునేవాళ్లు. కాని వాళ్ళెక్కడా? ట్రాయ్ ఎక్కడ? నక్కకూ నాగలోకానికీ వలె వాళ్ళ మధ్య అంత అంతరం. ట్రాయ్ నన్ను ఆశ్రయించలేదు. ఆయన ప్రేమ గాఢమైంది. నమ్మకమైంది. హుందాతనం, నిష్కాపట్యాన్ని ప్రదర్శించేవాడు. ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా అవకాశం కలిగించేవాడు కాదు. పనికిమాలిన పోసుకోలు కబుర్లు ఆయన దరికే చేరవు.

ఒక్కొక్కప్పుడు సణుగుతూ విసిగించే దాన్ని. అప్పుడు ట్రాయ్ ఇలా అనేవాడు. "నువ్వు ఒక ఆదర్శప్రాయమైన యువతివి కావాలని ఆశించాను. మనం పరస్పరం ప్రేమించుకోవాలి. మన అనురాగం వృద్ధి చెందాలి. మహోన్నతులంగావటానికి తీవ్రంగా ప్రయత్నిద్దాం".

చాలా పరిమితంగా మాట్లాడాడు. ఆయన అభిప్రాయం అర్థం చేసుకోవడం ఎంత కష్టం! శ్రద్ధగా ప్రయత్నించాను. నేను ఒక విషయం తప్పకుండా చెప్పాలి. మా అనుదిన జీవితంలో అంతకు ముందెన్నడూ లేనంతగా నా కోసం అతి వ్యయంతో బాటు శ్రద్ధా చూపేవాడు.

ఒకసారి నాకు సుస్తీ చేసింది. పనిచేయలేక ఒక పూట సెలవు పెట్టానుకూడా. ట్రాయ్ నా దగ్గరే వుండి పోయాడు. ఏదో కంగారు, ఆతృత ఆయన మనసును ఆవరించాయి. ప్రమాదకరమైన జబ్బుతో నేను మంచం పట్టినట్లు మందులనీ, మాకులనీ కాలుకాలిన పిల్లివలె చెడతిరిగాడు. నన్ను జాలితో ఆదరించాడు, అమ్మవలె నన్ను చూసుకున్నాడు.

రాత్రి పొద్దుపోయిన తర్వాత లేచి నాకు నిద్ర పట్టేందుకు వీలుగా విసురుతూ కూర్చున్నాడు. అంతకు ముందు రోజు నేను స్నానం చేసేందుకు బయటకు వెళ్ళే ముందు చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఒక బకెట్టునిండా నీళ్ల తోడి ఇంటికవతలవైపు వాకిలి దగ్గరకు తెచ్చాడు. మాకు స్వంత స్నానాల గది లేదు. పక్కింటి వాళ్ళ గది వాడుకుంటూ వుండే వాళ్ళం.

శనివారం సాయంత్రం ఎక్కడికో బయటకు వెళ్ళేందుకు సిద్ధమవుతోన్నట్లు కనిపించాడు. కొంచెం కోపంగా చిఱచిఱలాడుతూ ఇలా అన్నాను.

'మీకు బయట అవసరాలుంటే వెళ్ళండి, నీళ్ళూ, నిప్పులూ నే నే తెచ్చుకుంటాను'

"వద్దు. వద్దు. అలా బరువు మొయ్యొద్దు. కాళ్ళు తడబడి కింద బడిపోతావు సుమా!" అన్నాడు.

వాకిలి దగ్గరకెళ్ళాడు. నిస్తబ్దతతో వెనక్కు తిరిగి వస్తూ మళ్ళీ ఇలా అన్నాడు.

'ఎలక్ట్రికల్ యంత్రం రిపేరు చేయాలి. అది చాలా జరూరు పని. రేపు నిన్ను అలా షికారు తీసుకెళ్తాను. ఎక్కడికెళ్ళాలనుకుంటున్నావో చెప్పు. ఒకటి రెండు రోజులు బయటగడిపి వద్దామని నీవు కోరితే అలానే చేద్దాం. ఊ!"

ఆదివారం ఆయనతో కలిసి అలా బయటకెళ్తాను కదా అని నమ్మాను. పెళ్లినాడు ధరించిన గౌను సిద్ధం చేసుకున్నాను. మా బంధువుల్లో ఎవరిని మొట్టమొదట చూడాలి అని నాలో నేను ప్రశ్నించుకుంటూ వుండిపోయాను. నేను కూడా ఆయన్ను నా స్నేహితుల దగ్గరకు తీసుకెళ్లాలి.

'నీ మొగుణ్ణి ఎక్కడికైనా తీసుకెళ్లి చూపించడానికి ధైర్యం చేస్తావేమో సుమా! అలా చేయవద్దు. సీమ కుందేలు వలె ఒట్టి పిరికివాడు' అంటూ స్నేహితులంతా నన్ను గలాభా చేసి విసిగించేవాళ్ళు.

ఉదయం తొమ్మిది గంటలు దాటింది. ఏడెనిమిది మంది పోలీసులు నడిచి వెళ్తున్నారు. వాళ్ళను హఠత్తుగా చూశాను. చేతులకు సంకెళ్ళు వేసి, వెనక్కు పెడరెక్కలు విరిచికట్టి ఒక మనిషిని తీసుకెళుతున్నారు.

ట్రాయ్ అని మొదట గుర్తుపట్టలేకపోయాను. కాని ఆయన నన్ను చూడటంతో "కుయేన్! కుయేన్! నన్ను అరెస్టు చేశారు' అని అరిచాడు. కూర్చొని వున్న నా దగ్గరకొచ్చాడు. నాకు ఏమీ తోచలేదు. ఒక రాత్రికే పూర్తిగా మారిపోయినట్టు కనబడ్డాడు!

ఆయన బట్టలు బాగా దుమ్ముపట్టి వున్నాయి. నెత్తుటితో బాగా అట్టకట్టుకుపోయాయి. నీలిరంగులో వున్న బట్టలు ఆదోరకమైన రంగుతో వున్నాయి.

కళ్ళు లోతుగా గుంజుకుపోయాయి. ముఖం అంతా దెబ్బలు-గాయాలు. తల వెంట్రుకలు చిందరవందరైపోయాయి.

పోలీసులు క్రూరంగా లోపలికి నెట్టారు. పడకపై కూర్చోబెట్టారు. వాళ్లలో ఒకడు బహుశా అధికారి అయివుండవచ్చు. మా చిన్న గది అంతా తిరిగి గాలించి చూశాడు. ఆ పోలీసు అధికారి గట్టిగా ఒత్తి ఇలా అన్నాడు.

'నూతన వధూవరులు ఒక్క పడక మీద పడుకొని హాయిగా, వెచ్చగా, సుఖం అనుభవిస్తారు. అయితే ఇతడు (ట్రాయ్) వివిధ రకాల బాధలనుభవించేందుకు సిద్ధంగా వున్నాడు'

ఆ పోలీసు అధికారి గదిలో కొన్ని వస్తువులవైపు చూపిస్తూ ఇంకా ఇలా అన్నాడు.

'ఒక వీణ, నూతన వస్త్రాలు...'

చరచరా అటూ ఇటూ తిరిగి నావైపు చూశాడు. ట్రాయ్‌ని ఉద్దేశించి ఇలా అన్నాడు.

"నీ భార్య చాలా అందగత్తె, కావలసినంత శోభ, బోలెడంత సుఖం. ఇంతకంటే నీవు కోరుకునేదేమిటి?

చివుక్కున తల వెనక్కు ఊపాడు ట్రాయ్, అలా ఊపడంతో కళ్ళకు అడ్డం పడి వున్న ముంగురులు వెనక్కు తిరిగి తలమీద పడ్డాయి. ట్రాయ్ ఇలా జవాబిచ్చాడు.

'నా కోరిక ఏమిటో రాత్రి చాలాసార్లు మీకు చెప్పాను. నా కోరికల్లా యాంకీలందర్నీ నాశనం చేయడం, దక్షిణాదిని విముక్తి చేయడం'.

పోలీసు అధికారి ట్రాయ్‌వైపు ముఖం మళ్ళించి ఒక చిన్న మేజాపై వంగి కూర్చున్నాడు. ఆయన్ను బెదిరిస్తున్నట్లు తీవ్రంగా చూశాడు.

'నీ ధైర్య సాహసాలు ఎంత వరకున్నాయో మేమూ చూస్తాం." అన్నాడు పోలీసు అధికారి.

ప్రేలుడు సామాగ్రిని వెదుకుతోన్న మిగతా పోలీసులకు గట్టి నిఘాపెట్టి వెదకమని అరిచాడు.

పడక దగ్గరకెళ్ళి అన్నాడు.

'బ్లాకెంట్లు, దిండ్లు అబ్బ! సరికొత్త పాన్పు! మెత్తగా హాయిగా వుంది. పాపం! ఇంటిపట్టున వుండి ఈ సుఖాలు అనుభవించడం నీకిష్టంలేదు. నీకైనువ్వే ఈ దుష్కృత్యాలు చేసేందుకు వీయత్కాంగ్ చేత ప్రేరేపించబడ్డావు. వియత్కాంగ్ వాళ్లు మాత్రం ఎక్కడా కనబడటంలేదు. బహుశా వాళ్లు ఎక్కడవుండేది. ఆ దేవుడికే తెలియాలి. కాని నువ్వు నీచేతులకు మాత్రం సంకెళ్లు పడ్డాయి. త్వరలో చాలా ఆపద లెదుర్కొనబోతున్నావు'

ట్రాయ్ అతని వైపు తీవ్రంగా చూస్తూ ఇలా జవాబిచ్చాడు.

(తరువాయి పైవారం)



చైనాను సందర్శించటమంటే అయిదువేల సంవత్సరాలకుపైగా సాంస్కృతిక చరిత్రగల ఓ మహాభూభాగాన్ని చుట్టిరావడమే. జనంతో కిటకిటలాడిపోయే చైనా ప్రపంచలోనే పెద్ద దేశం. మనదేశంలో లాగానే చైనాలోని అధిక సంఖ్యాకులు గ్రామప్రాంతాలలోనే జీవిస్తుంటారు. వ్యవసాయమే ముఖ్యాధారం. వరి, గోధుమ, మొక్కజొన్న - వగైరా వంటలనే ఎక్కువగా పండిస్తారు.

చైనాలో చూడాల్సినవెన్నో...

చైనావారు కష్టజీవులు. వ్యవసాయక్షేత్రాలలో ఆడవాళ్ళు, మగవాళ్ళు సమానంగా పనిచేస్తారు. చైనా వారి కుటుంబ వ్యవస్థ ఈనాటికీ పటిష్టంగా వుంది. కుటుంబంలో పెద్దవారిని ఎంతో గౌరవిస్తారు. ఇక్కడ 40 వేల బౌద్ధాలయాలు, మరెన్నో బౌద్ధారామాలు ఉన్నాయి. ఇహ బుద్ధవిగ్రహాల సంగతి చెప్పనే అక్కర్లేదు. దేశం నిండా అసంఖ్యాకమైన బౌద్ధ ప్రతిమలు ఉన్నాయి. క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దంలోని మన దేశం నుంచి ఇక్కడికి బౌద్ధప్రచారకులు వచ్చి బౌద్ధమతాన్ని ప్రచారం చేశారు. ఈనాటికీ బౌద్ధమత ప్రభావం ఇక్కడ కనిపిస్తూనే వుంటుంది.

చైనాను సందర్శించిన వారు ఎత్తుగా ఉన్నతంగా వున్న చైనాగోడను తప్పక చూడాలనుకొంటారు. దేశంలోకి శత్రువులను చొరనీయకుండా కాపలాగా నుంచున్న చైనా గోడను దండయాత్రల నుంచి రక్షించుకోవాలనే సంకల్పంతో చైనా చక్రవర్తులు ఈ గోడను నిర్మించినట్లు చారిత్రక కథనం. గ్రేట్‌వాల్‌ను చూడటం పర్యాటకులకో వింత అనుభూతి కలిగిస్తుంది. అలాగే లెషాన్‌లోని గ్రాండ్ బుద్ధా అని పిలవబడే బ్రహ్మాండమయిన బుద్ధవిగ్రహాన్ని, లాసాలోని పోటాలా భవనాన్ని, క్సియాన్‌లోని క్విన్ చక్రవర్తి సమాధిని ఇంకా అనేక చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతగల స్థలాలను, మ్యూజియాలను చూడకుండా ఎవరూ ఊరుకోరు.

సిచుయాన్ రాష్ట్రంలో వున్న లెషాన్ చాలా అందమైన ఊరు. మిన్, క్వింగ్యు, దాదు అనే మూడునదులు ఈ ఊళ్లోనే సంగమిస్తాయి. డాపు అని చైనా ప్రజలు పిలుచుకునే బ్రహ్మాండమైన బుద్ధవిగ్రహం ఈ ఊళ్లోనే వుంది. ధ్యానముద్రలో కూర్చున్న భంగిమలో వున్న ఈ విగ్రహం 233 అడుగుల ఎత్తుతో చూడగానే మనసులో భక్తిప్రపత్తులు కలిగించే రీతిలో వుంటుంది. ఈ దేవుని పాదాలమీద 50 మందిదాకా మనుషులు అవనత శిరస్కులై కూర్చుని బుద్ధని అర్చించుకోవచ్చు. అంత పెద్దది ఈ విగ్రహం!

కున్మింగులోని రాతి అడవులు, డాజులోని డాజు గుహలు కూడా సందర్శకులు చూడదగ్గవే. చైనా వెళ్లినవారు షాంఘయి, బీజింగ్ వగైరా పట్టణాలను చూడకుండా ఎలానూ రారు. ముఖ్యంగా నవచైనా రాజధాని అయినా బీజింగ్‌ను సందర్శించటం యాత్రికులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను మిగులుస్తుంది.

విశాలమైన వీధులతో సమున్నత సౌధాలతో శోభిల్లే బీజింగ్‌కు కొత్తగా వచ్చినవాళ్ళు ఆ నగర సౌందర్యానికి, ఆ గంభీరతకు అవాక్కయిపోతారు. సువిశాలమైన వీధులతో సమున్నత తియాన్మన్ కూడలిలో చేరి వచ్చేపోయే వాహనాలను, ప్రవాహంలా కదిలిపోయే జన సందోహాన్ని చూస్తుంటే ఎన్నో ఆలోచనలు కలుగుతాయి. ఈ నగరమే కేంద్రంగా 24 మంది చక్రవర్తులు కొన్ని శతాబ్దాలపాటు సువిశాలమైన చైనా దేశాన్ని పరిపాలించారు. వారు నిర్మించిన అనేక కట్టడాలు అనాటి జ్ఞాపకాలను కదిలిస్తూ బీజింగ్ నగరం నిండా వున్నాయి.

చైనా వాషింగ్‌టన్

బీజింగ్‌ను చైనా వాషింగ్టన్‌గా అభివర్ణించేవారూ వున్నారు. మంగోల్ వీరుడు చంఘిస్‌ఖాన్ తన సేనావాహినితో వచ్చి అనంత మారణకాండ సాగించింది ఈ నగరంలోనే. కుబ్లయ్‌ఖాన్ మంగోల్ వీరులతో గోబీ ఎడారిలో నుంచి గుర్రాల మీద ఆగమేఘాలలో రావటానికి వీలుగా అనేక వంతెనలను, కట్టడాలను, రహదారులను నిర్మించిందీ ఈ నగరంలోనే. ఈ నగరంలోనే మింగ్ చక్రవర్తులు తమ అసమర్థ పరిపాలనవల్ల ప్రజాగ్రహాన్ని రుచిచూసి తమ పతనానికి తామే పునాదులు వేసుకొన్నారు. వీరి ఆస్థానాలలో నపుంసకులు దుర్దశకు యథాశక్తి సమిధలు వేసిన వారయ్యారు కూడా. ఈ నగరంలోనే మంచూ చక్రవర్తులకు ప్రజలు చరమగీతం పాడారు. విప్లవనినాదాలతో మారుమోగింది ఈ నగరమే. అరుణ పతాకాల రెపరెపలు ఆకాశాన్ని చుంబించింది కూడా ఈ నగరంలోనే. ఛైయిర్‌మెన్ మావో నేతృత్వంలో కమ్యూనిస్టు పరిపాలనకు స్వాగతం పలికింది. కూడా ఈ నగరమే. పాతకొత్తల మేలు కలయికతో బీజింగ్ విలసిల్లుతూ వుంటే మరోపక్క పాత పట్టణంలో హుటాంగ్స్ అనబడే తేనె పట్టుల్లాంటి పాతకాలపు చైనావారి గృహాలు దర్శనమిస్తూ వుంటాయి. తియాన్మన్ కూడలికి నలువైపులా విశాలంగా విస్తరించుకొని వున్న ఈ నగరంలో యాత్రికులు

సందర్శించవలసిన స్థలాలు ఎన్నో వున్నాయి. గ్రేట్‌హాల్ ఆఫ్ ది పీపుల్, చెయిర్‌మెన్ మావో మెమోరియల్ హాల్, చైనా ఆర్ట్ గ్యాలరీ, భీహయ్ పార్క్, బీజింగ్ జూ, అయిదు పగోడాల ఆలయం, షౌదు జిమ్నాషియం వగైరాలెన్నో సందర్శకులను ఆకర్షిస్తూ వుంటాయి.

లొట్టలేయించే బీజింగ్ బాతు

యాత్రికులు బస చేయటానికి బీజింగ్ హోటల్, గ్రేట్‌వాల్ హోటల్, జింగ్యు, బెలియు వంటి అధునాతన సౌకర్యాలుకల హోటళ్ళు చాలా వున్నాయి. రెస్టారెంట్లు సంగతి చెప్పనే అక్కర్లేదు.

బీజింగ్ వెళ్ళిన వాళ్ళను తప్పనిసరిగా లొట్టలేయిస్తూ ఆకర్షించేది బీజింగ్ బాతు. బొద్దుగా నిగనిగలాడుతూ వుండే ఒకరకం జాతిబాతులు ఇక్కడ మాత్రమే లభ్యమవుతూ వుంటాయి. ఈ బాతు మాంసంతో చేసే వంటకాలు విదేశీయుల్నీ స్వదేశీయుల్నీ కూడా ఒకేరకంగా ఆకర్షిస్తూ వుంటాయి. బీజింగ్ డక్‌తో 50 రకాల వంటకాలను తయారు చేస్తారు. ఈ బాతులోని ప్రతి అవయవంతోను ఒకరకమైన ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ఈ పదార్థాలన్నీ అమిత రుచికరంగా వుండి జనాన్ని బాగా ఆకర్షిస్తూ ఉంటాయి.

బీజింగ్ రోస్ట్‌డక్ రెస్టారెంటు, బిన్సిఫాంగ్ రెస్టారెంటు వగైరా రెస్టారెంట్లు యీ బాతు వంటకాలకు ప్రసిద్ధి చెందాయి. సదా జనంతో రద్దీగా ఉండే యీ రెస్టారెంట్లలో ఓ టేబుల్ సంపాదించి తీరిగ్గా కూర్చొని బాతుమాంసపు వంటకాలను భోంచేయాలంటే తెల్లవారుఝామునే వెళ్ళి హోటల్ ముందు క్యూలో నిలబడాల్సిందే!

బీజింగ్ నగర సందర్శనాన్ని ఎవరయినా టైనాన్‌మెన్ కూడలి దగ్గరే కాలక్షేపానికి చైనీయులు ఎక్కువ సంఖ్యలో గుమికూడుతూ వుంటారు. వసంతకాలంలో చైనా యువకులు ఇక్కడే చేరి గాలిపటాలు ఎగరేస్తూ ఉంటారు. ఆ సమయంలో రకరకాల రంగురంగుల గాలిపటాలతో బీజింగ్ గగనతల్లం కిక్కిరిసిపోతుంది. ఇహ అరుణ పతాకాల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఆకాశం ఎర్రబడిందా అన్న భ్రమను కలిగించేటన్ని ఎర్రజెండాలు ఈ కూడలి దగ్గర ఎగురుతూ వుంటాయి. ఇక్కడే త్యాగధనుల స్మృతి చిహ్నం వుంది. 118 అడుగుల ఎత్తుండే ఈ "మాన్యుమెంటు టు ది పీపుల్స్ హీరోస్" అన్న శిల్పాన్ని చూస్తున్నప్పుడు నాటి విప్లవ యుగపు జ్ఞాపకాలు మళ్ళీ ఒక్కసారి మనస్సులో మెదులుతాయి. ఇక్కడే మావో జెడాంగ్ మసోలియం, చైనా విప్లవపు మ్యూజియం-రెండూ కూడా వున్నాయి. ఈ రెండు మ్యూజియంలు కూడా సందర్శకులు ఆవశ్యం చూడదగ్గవే.

బీజింగ్‌ను చుట్టిరావటానికి అండర్ గ్రౌండ్ రైలు సౌకర్యం వుంది. ఇలా కూడా ఈ నగరాన్నంతా కన్నుల పండువగా చూసిరావచ్చు. టాక్సీలు కూడా సందర్శకులకు అందుబాటులో వుంటాయి. సరదా కలవాళ్ళు టాంగ్‌హు నదిలో నౌకావిహారాలు కూడా చేయవచ్చు. ఈ నదివొడ్డునే నేచురల్ హిస్టరీ మ్యూజియం, స్వర్ణదేవాలయం వున్నాయి. ఈ రెండూ కూడా సందర్శకులు అవశ్యం చూడదగ్గవే.

చూడాల్సిన దేవాలయాలు పార్కులు

చైనాలో దేవాలయాలకు తక్కువేంలేదు. ఫర్ బిడెన్ సిటీ అని చైనీయులు వ్యవహరించే రాజనగరంలో భూమికి, చంద్రుడికీ సూర్యుడికీ కట్టిన గుడులున్నాయి. భూదేవతకు ప్రత్యేకించిన డిటాన్ దేవాలయం, యుటాన్ అని పిలవబడే సూర్యదేవుని దేవాలయం, రిటాన్ అనే పేరుతో అలరారే చంద్రవాలయం ఆవశ్యం చూడదగ్గవే. వీటన్నింటినీ మించింది. స్వర్ణదేవాలయం. టియాన్‌టాన్ అని చైనీయులు వ్యవహరించే దేవాలయం యాత్రీకులు ఆవశ్యం చూడదగ్గదే. మింగ్ రాజవంశస్థుల కాలంలో రూపుదిద్దుకున్న యీ దేవలాలలోని శిల్పా కళాశోభ అపూర్వమనే చెప్పవచ్చు.

మిలిటరీ మ్యూజియంను కూడా సందర్శకులు విధిగా చూడాలని ఉత్సాహపడుతూ వుంటారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చరిత్రనంతా ఈ మ్యూజియం కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ వుంటుంది. బెహాయి, జెంగ్షాన్ పార్కులు కూడా ఆవశ్యం చూడదగ్గవే. ఈ పార్కులకు తూర్పుదిక్కున్న చైనా ఆర్ట్ గాలరీ వుంది ఈ ఆర్ట్ గాలరీలో వున్న అపూర్వమైన చిత్రకళాఖండాలను చూడటం కళాప్రియులు తమ కళ్లకు విందు చేసుకోవటమే అని చెప్పుకోవచ్చు.

గ్రేట్‌వాల్ అని ప్రపంచ ప్రజలు వ్యవహరించే చైనా గోడ ప్రపంచపు వింతలలోనే ఒకటి. ఆరువేల కిలోమీటర్ల పొడుగున విస్తరించుకొని వున్న ఈ గోడను చూడటానికి బీజింగ్‌లోని యాత్రికశాఖవారు ప్రత్యేక ఏర్పాట్లను కూడా చేస్తారు. గ్రేట్‌వాల్‌ను చూడందే చైనాయాత్ర పూర్తికానట్టే.

మింగ్ చక్రవర్తుల సమాధులనుకూడా చైనా వెళ్ళిన యాత్రికులు విధిగా సందర్శిస్తూవుంటారు. 16 మంది మింగ్ చక్రవర్తులలో 13 మంది సమాధులు ఇక్కడ వున్నాయి. చారిత్రక ప్రాధాన్యతకల ఈ 'రాజ సమాధుల సందర్శనం మనల్ని గత వైభవ స్మృతులలోకి లాక్కెళుతుంటుంది.

యుంగాంగ్ గుహలు

డాటింగ్‌కు పదిమైళ్ళ దూరంలో వున్న యుంగాంగ్ గుహలు కూడా చైనా వెళ్ళినవారు విధిగా సందర్శించవలసిన గుహలే. వుజ్‌హు పర్వతాలలోని ఈ గుహలలో 1500 సంవత్సరాల క్రితం చెక్కిన బౌద్ధశిల్పాలు అత్యంత ఆకర్షణీయంగావుండి సందర్శకులను ఆహ్లాదపరుస్తూ వుంటాయి. యుంగాంగ్ గుహలు మొత్తం 53 ప్రతి గుహలోను 43 అడుగులకు తక్కువకాని ఓ బుద్ధ విగ్రహమన్నా వుంటుంది. ఇహ చిన్నాచితకా బుద్ధ ప్రతిమలసంగతి చెప్పనే అక్కర్లేదు. ఈ గుహలలో మొత్తం 50 వేలకు పైగా బుద్ధప్రతిమలు వున్నాయి. ఈ గుహలోవున్న బ్రహ్మాండమైన శాక్యముని, మైత్రేయ విగ్రహాలు సందర్శకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతూ వుంటాయి.

బీజింగ్‌లో ప్రత్యేకంగా చూడవలసిన స్థలాలు ఎన్నో. సందర్శించవలసిన వింతలు అసంఖ్యాకం. వెళ్ళాలి వెళ్ళిచూడాలనిపించే షాంఘయి, హార్బిన్ లాంటి ఊళ్ళు ఎన్నో.

★



అట్టమీది కథ



ట్రాఫిక్ టెర్రర్

'సకాలానికి అంబులెన్స్ హాస్పిటల్ చేరక వ్యక్తి మృతి' కారణం ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్. 'బెయిల్ పేపర్లు అందివ్వడానికి బయలుదేరిన లాయర్లు టైమ్ లోపల కోర్టుకు చేరలేకపోయారు'. ఆలస్యానికి కారణం వారి అలసత్వం కాదు - ట్రాఫిక్.

- డా॥కాకర్లమూడి విజయ్

ఇలా ట్రాఫిక్ వెతలు కథల్లా చెప్పుకోవచ్చు. ఆ కారణంగా ఇంటర్వ్యూకి ఆలస్యమై ఉద్యోగావకాశం పోగొట్టుకున్న వాళ్లూ, స్కూళ్లకి ఆలస్యంగా వెళ్లి దెబ్బలు తిన్నవాళ్లూ, పరీక్షాకేంద్రానికి చేరుకోలేకపోయినవారూ, దూరప్రయాణాల్లో ట్రైన్లూ, బస్సులూ మిస్సయినవాళ్లూ, ఆఫీసుల్లో అవమానాలూ, ఇంట్లో అనుమానాలూ, ఆందోళనలూ...నగర జీవికి ప్రతి ఒక్కరికీ ఒక్కో ట్రాఫిక్ అనుభవం. చేదు అనుభవం.

నగరాల్లో నరాల లాంటి రోడ్లలో ఇంత ట్రాఫిక్ ఎందుకుంటుంది? జనాభా పెరుగుదలా? వాహనాల పెరుగుదలా? నాసిరకం రోడ్లా? ఇరుకు రోడ్లా? ప్రజల అవగాహనా రాహిత్యమా? పాలకుల అలక్ష్యమా? ట్రాఫిక్ సమస్యకి పైవన్నిటితో పాటు సవాలక్ష కారణాలు చూపవచ్చు. పరిష్కార మార్గాలే తక్కువ.

మన అభివృద్ధి మనకే నరకప్రాయంగా మారిందనడం అతిశయోక్తి కాదు. ఫ్రాన్స్, స్పెయిన్, యుకె, కెనడా, ఇటలీ, రష్యాల వంటి దిగ్గజాల తరువాత వాహనాల ఉత్పత్తిలో మనదేశం ఏడవస్థానానికి ఎదిగింది. గత ఏడాది మనం దాదాపు 26 లక్షలకు పైగా రవాణా వాహనాలను ఉత్పత్తి చేశాం. వాటిలో 21 లక్షలకు పైగా కార్లు. సుమారు నాలుగున్నర లక్షల త్రిచక్రవాహనాలను కూడా తయారు చేశాం. ఇక ద్విచక్ర వాహనాల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతోంది. ఇలా ప్రైవేటు వాహనాలు అనూహ్యమైన సంఖ్యలో రోడ్లెక్కితే పురాతన రోడ్లు ఎలా తట్టుకుంటాయి? సుమారు కోటి రెండు చక్రాల వాహనాలు ఈ ఏడాదికల్లా మన దేశపు రోడ్లపై ఉంటాయి. ఆరేళ్ల క్రితం ప్రతి వెయ్యి మందికీ 31 రెండు చక్రాల వాహనాలున్నాయన్న లెక్కలు వాటి ఉత్పత్తిదారులకి శుభసంకేతాలు పంపాయి. అంతే 2005-06లో అది అంతకుముందు ఏడాది కన్నా 15 శాతం ఎక్కువ ఉత్పాదన జరిగింది. ఇక ఆ తరువాత తగ్గింది లేదు. సాఫ్ట్‌వేర్ జీతాలూ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలూ కొత్తరకం ఆదాయ వర్గాన్ని తయారు చేశాయి. అచ్చంగా వారి కోసమే అన్నట్టు 'వాహన రుణాలు' ఇచ్చేవాళ్లు తామరతంపరగా పెరిగి ఎవరికిబడితే వారికి వాహనాలను అంటగట్టేశారు. దాంతో ఒక కుటుంబంలో ఒకటికంటే ఎక్కువ ప్రైవేటు వాహనాలు పేరుకోవడం, అవన్నీ రోడ్లపైకి చేరుకోవడం యధావిధిగా జరిగిపోతున్నాయి. ఫలితంగా రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్ జామ్‌లు.

నిబంధనలకు నీళ్లు!

పాశ్చాత్య దేశాలలో వెడల్పాటి రోడ్లలో వేగాన్ని బట్టి 'లేన్స్' ఉంటాయి. ఒక్కో రకం వేగంలో నడిపే వాళ్ళు ఆయా నిర్దిష్ట లేన్లలోనే వెళ్లాలి. ఆ నిబంధన కొంతమేరకు సమస్యలను తగ్గించి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు తోడ్పడుతుంది. మనకు అటువంటి నిబంధన లేదు. అసలు వున్న చిన్న చిన్న నిబంధనలనే మనం పెద్దగా పాటించం కదా. వాహనం ఎడమవైపు నుండి ఎన్నడూ 'ఓవర్టేక్' చేయకూడదు (ఎందుకంటే, కార్లలో డ్రైవర్ కుడివైపు ఉంటాడు కాబట్టి). మనం వాహనాన్ని తిప్పే దిశ సూచిస్తూ ముందే 'ఇండికేటర్' వెయ్యాలి. రోడ్డు మధ్యలో ఉన్న గీతని దాటకుండా వెళ్లాలి, మరీ నెమ్మదిగా కానీ, మరీ వేగంగా కానీ నడపకూడదు వంటి నిబంధనలో మనం పట్టించుకోము. సరిగ్గా నిబంధనలు పాటించకుండా నడిపే వారివల్లే ట్రాఫిక్ సమస్యలు వస్తాయి. స్థలం లేకపోయినా తొందరపాటు వల్ల ఓవర్టేక్ చేసి ఎదురుగా వస్తున్నవ వాహనం ముందుకి వెళ్లామనుకోండి. ఆ వాహనం నిలిచిపోవలసి వస్తుంది. నిమిషానికి వందలాది

వాహనాలు నడుస్తున్న దారిలో అలా ఆగిన వాహనం వల్ల క్షణాలలో 'జామ్' ఏర్పడుతుంది. ఆ జామ్ తొలగడానికి గంటలు పడతాయి. కారణం ఒక్క అవివేక డ్రైవర్. సాఫీగా వెళుతున్న ట్రాఫిక్‌లో అకస్మాత్తుగా ఒకరు 'యు టర్న్' తీసుకుంటారు. అంతే, అటూ, ఇటూ కొన్ని వందల వాహనాలు ఆగవలసిందే. ఇటువంటి ఇబ్బందులు జరగకూడదని రోడ్డు మధ్యలో 'డివైడర్లు' కట్టారు. అయినా వీలు 'చేసుకొని' మరీ దూరిపోతుంటారు. అటువంటి డ్రైవర్ మనం కాకుండా చూసుకోవలసింది మనమే. ట్రాఫిక్ నిబంధనలను నిబంధనల్లాగా చూడకుండా, మనకోసం, మన ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు చేసిన ఏర్పాట్లనీ, అందుకు మన వంతు సహకారం కూడా ఉండాలనీ అనుకుంటే ఈ పాట్లు తప్పుతాయి.

ట్రాఫిక్‌జామ్‌లను అందరూ అసహ్యించుకునే వారే. అందరూ వ్యతిరేకించేవారే, అందరూ 'తగ్గితే బావుండనుకునే' వారే. ఆ దిశలో ఎవరికి తోచిన ప్రయత్నాలు వారు చేస్తున్నా ఆ సమస్య జఠిలమౌతుందే తప్ప తగ్గే సూచనలు కనిపించడం లేదు. ప్రతి పెరుగుతున్న నగరానికి ఈ సమస్య తప్పదు. తప్పనిసరి పరిస్థితులలో అందరూ ఒకే సమయంలో రోడ్లపైకి రావడం, ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

వాటికి తోడు వాహనదారుల ఆలోచనా రాహిత్యం. కదిలే ట్రాఫిక్‌కి ఇబ్బందని తెలిసీ ఎక్కడంటే అక్కడ పార్క్ చేస్తుంటారు. పైగా జనసమ్మర్దం అధికంగా ఉండే షాపింగ్ ప్రాంతాలలో ఈ తరహా సమస్య ఎక్కువ. సరైన పార్కింగ్ వ్యవస్థ, వెసులుబాటు లేని/చూపని బడా సంస్థలకు నగరం నడిబొడ్డులో అనుమతులు ఎలా వచ్చాయన్నది మతులు పోగొట్టే విషయం.

ట్రాఫిక్ సమస్యకు మరో కారణం చోదకులలో క్రమశిక్షణ కొరవడటం. ఎవరికి వారు ముందుకెళ్ళి పోవాలన్న తాపత్రయంలో, తొందరలో ఇటునుండి వెళ్లేవారికే కాక ఎదురు వచ్చే వాహనాలకు కూడా

కాలుష్య కాసారాలు

ట్రాఫిక్ వల్ల రోడ్లపైనే సగం జీవితం గడిచి పోతుందని చాలామంది వాపోతుంటారు. ట్రాఫిక్ వల్ల మరో కారణంగా కూడా సగం జీవితం తగ్గిపోతుంది! కాలుష్యం, అసలే నగరాలలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. సాధ్యమైన అన్ని రకాల కాలుష్యమూ మనపై దాడి చేస్తోంది. మన రోడ్లు, వాటి నిర్వహణ, వాటిపై వాహనాలు కాలుష్యాన్ని మరింత పెంచుతున్నాయి. వాహనాల వల్ల కాలుష్యం మొత్తం కాలుష్యంలో కనీసం మూడవ వంతు ఉన్నట్లు సమాచారం. ముంబైలో వాహనాల కాలుష్యం తొంభై శాతం ఉంది. ఢిల్లీలో కూడా దాదాపు అదే శాతంలో వుంది. మన నగరంలో కాస్త తక్కువగా వుంది. మన రోడ్లపై ఉన్న దుమ్ము, ధూళి బహుశ మరే దేశంలోనూ ఉండదేమో. ఏదో హైవేలపై దుమ్ము ఉందంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడ శుభ్రం చేయడం సులభం కాదు, పైగా రోడ్డు ఇరుపక్కలా, అంతటా గడ్డి పెరిగే వీలూ ఉండదు. కానీ నగర నడిరోడ్లలో కూడా దుమ్ము విపరీతంగా ఉందంటే అది మన నిర్వహణ లోపమే. వర్షం వస్తే బురద, లేకపోతే దుమ్ము రోడ్లు సరిగా ఉండని పల్లెలను గుర్తుకు తెస్తాయి. దుమ్ము తొలగించడానికి రకరకాల యంత్రాలను తెప్పించారు, అట్టహాసంగా ప్రారంభించారు. ఆంధ్రులు ఆరంభశూరులు అంతే. యంత్రాలు, నిధులు, అధికారులు...ఇన్ని వున్నా, చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడం వల్ల దారుల పరిస్థితి దయనీయంగా, వాటి వాడకందారులకు, పరిసర ప్రాంతాలలో నివసించే వారికీ ప్రమాద హేతువుగా



మారింది. మన దేశ రాజధానిని ముద్దుగా 'దుమ్ము నగరం' అని పిలుచుకుందాం. మన రాష్ట్ర రాజధాని కూడా ఆ బిరుదు కొరకు ఉరకలు వేస్తున్నట్టు ఉంది. దుమ్ము ధూళి వల్ల శ్వాశ సంబంధమైన సమస్యలు అధికం అవుతున్నాయి. ఆస్తమా, అలర్జీలు వస్తున్నాయి. ఇక దుమ్ముకి దీటుగా వాహనాల నుండి వచ్చే పొగ ఉండనే వుంది. పొగ నల్లగా ఉందా, తెల్లగా ఉందా (మన వాహనాలు రెండు రకాలనీ విడుదల చేయగలవు) అనికాదు. పొగ ఏ రకంగా ఉన్నా అది ఆరోగ్యానికి చేటే. కాకపోతే నల్లటి పొగలో కర్బన పదార్థాలు అధికం. తెల్లటి పొగలో ఇతర రసాయనాలు అధికం. రెండూ ప్రమాద కారణాలే. ట్రాఫిక్ నుండి విడుదలయ్యే ప్రాథమిక కాలుష్యాలు, ఓజోన్ వల్ల ఆస్తమా సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, ప్రత్యేకించి ఈ సమస్య చిన్న పిల్లల్లో ఎక్కువనీ అట్లాంటా యూనివర్సిటీ పరిశోధన తేల్చింది. ట్రాఫిక్ జంక్షన్లలో అధిక సంఖ్యలో వాహనాలు కొన్ని నిమిషాల పాటే నిలిచిఉన్నా, అక్కడ వాయు కాలుష్యం చాలా ఎక్కువని కూడా పరిశోధనల్లో తెలిసింది. అన్ని వాహనాల ఇంజన్లు పనిచేస్తూ ఉండటం అందుకు కారణం. సూక్ష్మ ఘన పదార్థాలతోపాటు, కనిపించని సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, లెడ్ వంటివి మరింత ఎక్కువగా విడుదల అవుతాయి. అక్కడే నిలిచి ఉంటాయి. (పాపం, ట్రాఫిక్ విధులలో ఉండే పోలీసుల పరిస్థితి ఎంత దారుణం?!!) ఇటువంటి విషపూరిత ఉద్గారాలూ (ఎమిషన్), ఘన పదార్థాలూ మన శ్వాస, జీర్ణ వ్యవస్థలపై హానికర ప్రభావం చూపుతాయి. అంతేగాక, చర్మంపై, కంటి చూపుపై కూడా వీటి ప్రభావం ఎక్కువని తేలింది. అటువంటి ప్రభావాలు చిన్న పిల్లలపై మరింత ఎక్కువ. తలపై హెల్మెట్, మొలపై సీట్ బెల్ట్ లేకపోతే ప్రమాదాలలో నష్టాలు ఎక్కువ అని వాటి పేరుమీద ఫైన్‌లు కట్టించుకునే వాళ్ళు అసలు కాలుష్యమే నెమ్మదిగా చంపేస్తుందన్న విషయంపై కూడా అవగాహన పెంచాలి. నోటికి, ముక్కుకి, కళ్ళకి రక్షణగా మాస్కులు, అద్దాలు ధరించాలన్న విషయం కేవలం వాహనదారులకే కాకుండా పాదచారులకూ తెలియాలి. కాకపోతే అలా విచిత్ర వేషధారణతో మనం భూ వాసులమేనా అనిపించవచ్చు! నగర జీవితం ఎంత విచిత్రం!!

మన రాజధాని నగరం

నగరం అందర్నీ ఆకర్షించే సూదంటురాయి. పల్లెల్ని ఊడ్చి మరీ తనలో ఇముడ్చుకుంటోంది నగరం. ప్రత్యేకించి మన మహానగరం. జనం చిక్కబడుతుంటే వసతులు, వనరులు చిక్కిపోతున్నాయి. నగర జీవనానికి ఆయువుపట్టు వంటి రహదార్లు నవనాగరిక మానవుల కాలికింద నలిగిపోతున్నాయి. ఊళ్లో గొడ్డూ గోదా వదిలేసినా, ఇక్కడికొచ్చాక కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఒక్కొక్కటి చొప్పున (కనీసం ఒక్కొక్కటి) వాహనాలు కూడబెడుతున్నారు. కొన్ని దేశాల్లో, ఉదయం, సాయంత్రం వేళల్లో ఆఫీసులకు వెళ్ళి తిరిగి వచ్చే వేళలు మాత్రం ఎక్కువగా ఉండే రహదార్లపై రద్దీ మిగతా సమయాల్లో అంతగా ఉండవట. మన ప్రత్యేకత ఏమిటంటే సమయంతో సంబంధం లేకుండా తెల్లారింది మొదలు రాత్రి రెండవ ఝాము వరకు వాహనాలు రోడ్లపై తిరుగుతూనే ఉంటాయి. రద్దీని రుద్దుతూనే ఉంటాయి. అయినా మనకి పట్టదు. మన పని జరిగిపోవాలి అంతే.



నాణ్యతా ప్రమాణాలు

వాహనాల ఉద్గారాలను నియంత్రించడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంధన నాణ్యత మెరుగుపరచడము (లెడ్(సీసం) లోని ఇంధనం) ఎల్పిజి వాడకమూ వంటి వాటితో పాటు ఉద్గార ప్రామాణికాలు కూడా అమలులో ఉన్నాయి. ఇంతకుముందరి యూరో ప్రామాణికాలు ఇప్పుడు మన భారత్ ప్రామాణికాలుగా ఏర్పడ్డాయి. ఆ ప్రామాణికాల ప్రకారం ఏయే కాలుష్య పదార్థం ఎంత మోతాదు లోపల ఏయే వాహనంలో ఉండాలి అన్నది నిర్ధారించాయి. ఈ ప్రామాణికాలు పోనుపోను మరింత కఠినతరమవుతున్నాయి. భారత్ స్టేజీ 1, 2, 3 ఏర్పడ్డాయి. అయితే ఈ ప్రామాణికాలు వాహన తయారీ సమయం లోనే జరగాలి.

అడ్డుపడుతుంటారు. ఇటువంటి తప్పిదాలు చేసిన వారికి చిన్నవనిపించినా కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్‌కు కారణమౌతాయి.

ఆటోల హడావుడి నగరంలో అంతా ఇంతా కాదు. మీసాలు వచ్చి మాసాలు కూడా కాని కుర్రాళ్ల నుండి వెటరన్ల, ఆటోవాలాల వరకు రోడ్లపై ఒక విధమైన అరాచకత్వాన్ని ప్రదర్శిస్తుంటారు. ఇలా ట్రాఫిక్ తంటాలను ఇతోధికంగా పెంచుతుంటారు.

వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గితే ట్రాఫిక్ వెతలు చాలామటుకు తగ్గుతాయి. అందుకు వీలుగా అసంఖ్యాకంగా ఆర్టీసీ బస్సులు, సెట్విన్ బస్సులు, సిక్స్–సీటర్ ఆటోలు, మెట్రోరైళ్లు, స్కూలు, కంపెనీల బస్సులు కూడా అధిక సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. కానీ రద్దీ సమయాలలో వాటిలో కూడా చోటు దక్కనంతగా నిండిపోయి, మళ్లీ వ్యక్తిగత వాహనాల వైపే మొగ్గు చూపేలా చేస్తున్నాయి. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలలో ఎటువంటి తగ్గుదల కనిపించడం లేదు.

రోడ్లపై ట్రాఫిక్ నెమ్మదిగానైనా ముందుకు కదలడం ముఖ్యం. కానీ ఆ విధంగా కూడా జరక్కపోవడానికి కారణం రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ సిగ్నళ్ల వ్యవస్థ. పల్లెల రోడ్లకన్నా అధ్వాన్న పరిస్థితులలో నగర రహదార్లున్నాయి. ఇటువంటి మార్గాలలో వేగంగా వెళ్లగలిగీ, వెళ్లలేని పరిస్థితి. అదేవిధంగా ట్రాఫిక్ జంక్షన్ల దగ్గర పేరుకుపోయే రద్దీవల్ల ట్రాఫిక్ సిగ్నళ్లు పెద్ద ప్రయోజనకరంగా లేవు. సిగ్నలు దాటి రెండు ఫర్లాంగుల దూరానికే మళ్ళీ సిగ్నళ్లు ఉండే రోడ్లు చాలా ఉన్నాయి. అటువంటివి ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించడం కంటే దాన్ని జఠిలం చేయడంలోనే ఉపయోగపడుతున్నట్టుంది.

ట్రాఫిక్ సమస్యకు కారణం కేవలం వాహనాలే కాదు సుమా! పాదచారులు కూడా తమ వంతు కృషి చేసి ట్రాఫిక్ ఇబ్బందుల్లో పాలుపంచుకుంటున్నారు. ఎక్కడబడితే అక్కడ, ఎప్పుడు బడితే అప్పుడు రోడ్లు దాటడం వీరి జన్మహక్కులా ప్రవర్తిస్తుంటారు. రోడ్‌పైన బ్రిడ్జిలు, భూగర్భ మార్గాలూ వీరికి సరిపడని వసతులు. నిజానికి ఈ అలవాటే వీళ్లు వాహనాలు నడిపేటప్పుడూ కొనసాగుతుందేమో. కిలోమీటర్ల మేర రోడ్ డివైడర్లు ఉంటేనే ఇంత ఇబ్బంది ఉందంటే, అటువంటిది లేకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడం పెద్ద కష్టం కాదు.

ట్రాఫిక్ వల్ల ఇంకా అనేక నష్టాలు అనేక దిశల నుండి పొంచి వున్నాయి. ట్రాఫిక్ నియమాలను పాటించని వారి కారణంగా నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. సిగ్నళ్ల దగ్గర నిలబడే వందలాది వాహనాలు, ఎటువంటి పనీ లేకుండా వందలాది లీటర్ల ఇంధనం ఖర్చు చేయడం ఒక ఎత్తైతే, ఆ కారణంగా ఆ ప్రదేశంలో వెలువడే కాలుష్యాలు చేసే హాని లెక్కలకు అందనిది. ఇక అక్కడ విసుగులు, కోపాలు, కొండకచో కొట్లాటలూ మామూలే. రోడ్లపై ప్రయాణానికి ఇంత ఒత్తిడి అవసరమా అనిపిస్తుంది.

మనకి ట్రాఫిక్ నియంత్రణకు పెద్ద వ్యవస్థే ఉంది. కానీ ఇందులోని కొందరి ప్రవర్తన వల్ల అసలు నియంత్రణ అర్థమే మారిపోయింది. ఏదో సాకుతో అందినంత దండుకునేవాళ్లలా తప్ప. అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వల్ల సమస్య మరింత చిక్కుముడిగా మారుతుంది. రోడ్ల కిరువైపులా చెట్లకంటే ముఖ్యంగా పాదచారుల కొరకు ఫుట్‌పాత్‌లు, వాళ్ళు రోడ్డు దాటడానికి ప్రత్యేక 'జీబ్రా క్రాసింగ్'లూ ఏర్పాటు చేయడం మనం చేయలేనిది కాదు. బస్సులు, ఆటోలను నిజంగా నియంత్రిస్తే (అంటే అది నిలపవలసిన ప్రదేశాలు) ఇంకొంత వెసులుబాటు కలుగుతుంది.

పార్కింగ్ వసతి సరిపడా లేని వ్యాపార, వాణిజ్య సముదాయాల పట్ల కఠినంగా వ్యవహరించడం మరో చర్య. రోడ్లని అద్దంలా కాకపోయినా కనీసం రోడ్లలా ఉంచడం మరొక ముఖ్య చర్య, సాఫీగా సాగే వాహనాల వల్ల ట్రాఫిక్‌జామ్‌లు అయ్యే అవకాశాలు తక్కువ. ఇవన్నీ మనకోసం ఎవరో చేయవలసిన పనులు. మరి మనకోసం మనమే చేయవలసినది, చేయగలిగినవి కూడా ఉన్నాయి. రోడ్లు, వాహనాల కోసం ప్రత్యేకం. వాటిపై మన చిత్తం వచ్చినట్టు నడవడం తప్పు. అదేవిధంగా ఇతరులకు ఇబ్బంది కలిగేటట్టు వాహనాలు నడపడమూ తప్పే. ట్రాఫిక్ సిగ్నల్ మహా అయితే ఒకటి రెండు నిముషాలపాటే మనల్ని ఆపుతుంది. అంత సమయం కూడా ఆగలేని అసహనం మనకి వద్దు.

వీలైనంతవరకు ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించుకోవడం మంచిది. అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత వాహనాలను వినియోగింపవద్దు. ఏతావాతా వాహనాలను అదుపు చేస్తే తప్ప ట్రాఫిక్ వెతలు తగ్గవు. అందుకు ప్రభుత్వమూ, మనమే ముందుండాలి. ★

సమాచార మార్పిడిలో వినూత్న పోకడలకు వేదిక అంతర్జాలం (ఇంటర్నెట్). ఏదైనా ఒక అంశాన్ని క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయగల శక్తివంతమైన సాధనం అంతర్జాలం. ఇదో విజ్ఞాన భాండాగారం. ఇంతటి ఉపయోగకారి అయిన అంతర్జాలంలో విశృంఖలత, అవాంఛనీయ సంఘటనలకూ కొదవలేదు. కుర్రకారు పెడధోరణులకూ ఇదో వేదిక. అంతర్జాలం గురించి ఒక్కమాటలో చెప్పమని ఓ సాంకేతిక నిపుణుడ్ని అడిగితే- 'బంగారం దొరికే చెత్తకుండీ' అని ఠక్కున చెప్పాడాయన.



ఇదో చెత్త కుండీ!

అంతర్జాలం ఎంత విజ్ఞాన ఖనో అంత ప్రమాదాల గని. ఎంతటి స్నేహ వారధో అంతే సంఘ విద్రోహకుల నెలవు. ఎంత సమయాన్ని ఆదా చేస్తుందో, సరిగా ఉపయోగించుకోకపోతే అంతే సమయ వినాశకారి. ఇందులో వున్న అశ్లీలం, బీభత్సకరమైన సాహిత్యం, పరమత, వర్గ, వ్యక్తిగత దూషణలు, హ్యాకింగ్, ఇతరులను రెచ్చగొడుతూ మెయిల్స్, కామెంట్స్ రాయడం వంటివి అనేకం. అలాంటివి మన దరి చేరకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

అశ్లీల సైట్స్ : అంతర్జాలం విజ్ఞానఖని అని ఎంత చెప్పుకున్నప్పటికీ దానితో సరిసమానంగా ఒకింత ఎక్కువే కావచ్చేమో! ఈ అశ్లీలం సైట్స్ జాల ఆవిర్భావం నుంచే వున్నాయి. అమెరికా వంటి కొన్ని దేశాల్లో వీటిని అదుపుచేయడానికి చట్టాలున్నా, మనదేశంలో సైబర్ చట్టాలు పటిష్టంగా లేవు. ఇటీవల టాలీవుడ్, బాలీవుడ్‌లోని ప్రముఖ సినిమా హీరోయిన్ల అశ్లీల వీడియోలు, చివరకు కాలేజీ విద్యార్థినులవి కూడా అంతర్జాలంలో దర్శనమిస్తున్నాయి. అవి మార్ఫింగ్ చేసిన వీడియోలని తర్వాత తెలిసినప్పటికీ అప్పటికే జరగాల్సిన ప్రచారం చాలా వేగంగా జరిగిపోయింది. కొంతమంది హీరోయిన్లు ఆ వీడియోల్లో వున్నది మేముకాదు అని ఖండన ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఏ చర్యా తీసుకోలేకపోవడానికి కారణం ఈ అశ్లీల వెబ్‌సైట్లను హోస్ట్ చేసే సర్వర్లు అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో వుండడమే. వీటిని నిరోధించడమంటే మొత్తం ప్రపంచవ్యాప్తంగా జరగాల్సిందే తప్ప ఏ ఒక్క దేశంలోనో జరిగేపనికాదు. ప్రస్తుతం దీనిపై రకరకాల చర్చలు జరుగుతున్నప్పటికీ వీటిని అదుపుచేసే వ్యవస్థ ఏదీ లేదు.

హ్యాకింగ్: అనుమతి లేకుండా ఇతరుల నెట్‌వర్క్‌లలో చొరబడి సమాచారాన్ని తస్కరించేవారిని హ్యాకర్స్ అంటారు. వాస్తవానికి కంప్యూటర్స్‌కు సంబంధించిన అన్ని వ్యవస్థలలోని లోపాలను గుర్తించి సరిచేసేవారిని హ్యాకర్స్ అనే వారు. అయితే ప్రస్తుతం ఈ పదానికి అర్థం పూర్తిగా మారిపోయింది. సర్వర్స్, నెట్‌వర్క్స్, వెబ్‌సైట్స్, ఇమెయిల్స్ ఒకటేమిటి అన్నిటిలోనూ వీరు చొరబడిపోతున్నారు. స్పైవేర్, ట్రోజన్స్, కీలాగర్స్ ద్వారా వీరు హ్యాకింగ్ చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల దగ్గర నుండి సాధారణ కంప్యూటర్ వినియోగదార్ల వరకూ అందరూ హ్యాకర్ల బారిన పడుతూనే వున్నారు.

స్పైయింగ్ : స్పై ప్రోగ్రామ్స్, మోనిటరింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ఒక వ్యక్తి తన కంప్యూటర్‌లో ఏమేం పనులు చేశాడో ఆ ప్రోగ్రామ్స్‌ను పంపిన వ్యక్తి తెలుసుకోవచ్చు. ఈ స్పై సాఫ్ట్‌వేర్లు ఇమేజ్, టెక్ట్స్ రూపంలో మన కంప్యూటర్‌లోకి వచ్చేస్తుంటాయి. అవి రెసిడెంట్ ప్రోగ్రామ్‌గా హార్డ్‌డిస్క్‌లో వుండి, మనం ఏ ప్రోగ్రామ్స్‌లో పనిచేస్తున్నదీ, ఏ వెబ్‌సైట్స్ చూస్తున్నదీ రికార్డ్ చేసి ఈ ప్రోగ్రామ్స్ పంపినవారికి సమాచారాన్ని చేరవేస్తాయి. ఈ విధంగా పెద్దపెద్ద కంపెనీల్లోని రహస్యాలను, పాస్‌వార్డ్స్‌ను దొంగిలిస్తుంటారు. వీటిని నియంత్రించడానికి యాంటీ స్పై సాఫ్ట్‌వేర్లు, ఫైర్‌వాల్ వంటి ప్రోగ్రామ్స్ వున్నాయి. అయినా ఇవి జరుగుతూనే వుంటాయి.

ఫైల్ ట్రాన్స్‌ఫరింగ్ : ఇక జాలంలో అత్యంత సౌకర్యంగా చెప్పడబడే అత్యంత ప్రమాదకర అంశం 'ఫైల్ ట్రాన్స్‌ఫరింగ్'. ఒక ఫైల్‌ను ప్రపంచంలో ఎక్కడికైనా క్షణాల్లో పంపే అద్భుత సౌలభ్యం దీని సొంతం. కథో, కవితో చదివి, అది మనకు బాగా నచ్చితే అప్పటికప్పుడే మన మిత్రులకు పంపుతుంటాము. ఈ ఫైల్ ట్రాన్స్‌ఫరింగ్ అనేది మంచి విషయాలకే పరిమితం కావడంలేదు. అనేక అశ్లీల చిత్రాలు, సినిమా పైరసీ కాపీలు ఇతర సంఘవ్యతిరేక కార్యకలాపాలన్నీ విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి. సెల్‌ఫోన్లలో చిత్రించే వీడియోల దగ్గర నుంచి మార్ఫింగ్ చిత్రాల వరకూ అన్నీ యదేచ్ఛగా ట్రాన్స్‌ఫర్ అయిపోతున్నాయి. వీటిలో అసలువేవీ, నకిలీవేవి అనే అంశం పక్కనపెడితే, దీనికి ప్రధాన కారణం అంతర్జాలం వేగవంతం కావడమేననేది నిర్వివాదాంశం.

చాటింగ్ : ప్రస్తుతం అంతర్జాలంలో నిజమైన చెత్తకుండీలు చాట్‌రూమ్‌లు, డిస్కషన్ బోర్డులే. ఒకరి నుండి ఒకరు అనేక విషయాలను పరస్పరం నేర్చుకోగలిగే అవకాశం వుండి కూడా తిట్లు, దూషణలు, విద్వేషాలను రెచ్చగొట్టే అశ్లీల వ్యాఖ్యలతో భ్రష్టు పట్టిపోయింది. ఒక సాధారణ వ్యక్తి పబ్లిక్ ఛాట్‌రూమ్స్, డిస్కషన్ బోర్డులలోకి వేళ్ళే పరిస్థితి లేదు. మన తెలుగు వాళ్ళే ఉదాహరణగా తీసుకుంటే కుల, మత, జాతి, ప్రాంతీయ విద్వేషాలతో తిట్టుకోవడం చూస్తే తెలుగుభాష ఔన్నత్యం ఇదేనా? అని బాధపడాల్సి వస్తుంది. చివరకు సినిమా హీరోల ఫ్యాన్స్ సైతం ఎదుటివారిపై విషం కక్కటం ఇక్కడ సాధారణ విషయమే. చాట్‌రూమ్‌ల కంటే డిస్కషన్ బోర్డులు మరీ ప్రమాదకరం. ఇటువంటివి చాట్‌రూమ్స్‌లో ఆ రూమ్‌లో వున్నవారి వరకే పరిమితమవుతుంది. కానీ డిస్కషన్ బోర్డుల్లో ఈ వ్యాఖ్యలు నెలలతరబడి వుండడం ఎందరినో ప్రభావితం చేస్తుంటాయి.

వైరస్‌లు : కంప్యూటర్‌ని పాడుచేసి, సమాచారాన్ని నాశనం చేసే వైరస్‌లు అనేకం వున్నాయి. వీటి గురించి చెప్పడమంటే ఒక గ్రంథమే అవుతుంది. వైరస్ కూడా ఒక ప్రోగ్రామ్. ఆ ప్రోగ్రామర్ నిర్దేశించిన పనినే ఇవి చేస్తాయి. మెయిల్స్ ద్వారా మన కంప్యూటర్లో చొరబడి రహస్యంగా వుండి, మన సమాచారాన్ని ఇతరులకు చేరవేస్తాయి. వీటిని నిరోధించే సాఫ్ట్‌వేర్స్ ఎన్ని వున్నప్పటికీ ఎప్పటికప్పుడు కొత్తవి పుట్టుకొస్తూనే వుంటాయి.

స్పామ్ మెయిల్స్ : మనకు తెలియని మెయిల్స్‌తో మన ఇన్‌బాక్సులను నింపేది 'స్పామింగ్'. ఆటోమేటిక్‌గా మెయిల్స్‌ను రూపొందించి పంపే ప్రోగ్రామ్‌లు కూడా వున్నాయంటే దీని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. స్పామ్ గార్డ్‌లు, స్పామ్ కంట్రోలర్స్ పేరుతో ఈ స్పామ్ మెయిల్స్‌ను అదుపుచేసే ప్రోగ్రాములు ఎన్ని వున్నా ప్రయోజనం అంతంత మాత్రమే.

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఈవిధంగా చెపుతూపోతే అనేకం వున్నాయి. క్షీరసాగర మథనంలో 'అమృతం - హాలాహలం' ఉద్భవించినట్లే అంతర్జాలంలో విజ్ఞాన... విశృంఖలతలూ ఉద్భవించాయి. దేవతలు అమృతం సేవిస్తే, రాక్షసులు హాలాహలం తాగారట. ఆ పురాణగాథ ఇక్కడ అక్షరసత్యం. మంచికైనా చెడుకైనా మనిషే బాధ్యుడు. ఈ విజ్ఞాన జ్యోతిని మానవ వికాసానికే వినియోగించుకుందాం!!

- రాజు.కె.ఎక్స్

కథ

సుశీల



- శాంతిశ్రీ

అది విజయవాడకు కొద్ది దూరంలో ఉన్న పల్లెటూరు. పేరు మంగళాపురం. ఆ ఊరిలో 250 గజాల స్థలంలో పెంకిటిల్లు. ముందు వసారా మాత్రం తాటాకు వేసి ఉంది. ఇంటి ముందు ఒకవైపు జామచెట్టు, మరోవైపు మామిడిచెట్టు. మధ్య కనకాంబరాలు, మల్లెపొద, జాజి పందిరి ఉన్నాయి. ఇంటి వెనక అరటి చెట్లు, వాటి వెనక అక్కడక్కడ కొబ్బరి చెట్లు. పట్నం నుంచి వచ్చిన వారికైతే ఆ ఇంట్లో ఎన్నాళ్లయినా అలాగే ఉండిపోవాలనిపించే వాతావరణం. ఇక సుశీలమ్మ చేతి వంట తిన్నారంటే అసలు పోబుద్ధే కాదు. అందులో నాన్‌వెజ్ అయితే ఇక చెప్పక్కర్లేదు కూడా. ఆమె భర్త సుబ్బారావు రేషన్ డిపో డీలరు.

సుశీలా సుబ్బారావుకు ఇద్దరు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు. ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన బాబీ అంటే సుశీలకు ప్రాణం. బాబీకి కూడా తల్లంటే చెప్పలేనంత ప్రేమ. అమ్మకోసం ఏమైనా చేయాలనిపిస్తుంది వాడికి. తన తర్వాత పుట్టిన తమ్ముడికన్నా, ఆ తర్వాత పుట్టిన బుల్లి చెల్లెలంటే కూడా బాబీకి చాలా ఇష్టం. అందరూ ఎంతో ఆప్యాయంగా, ఆత్మీయంగా ఉండేవాళ్లు. పిల్లలకు ఏం కావాలన్నా క్షణాల్లో చేసిపెట్టేది సుశీల. చుట్టుపక్కల వాళ్లు కూడా "మేం ఇద్దరి పిల్లల్ని సముదాయించలేకపోతున్నాం. నువ్వు ఐదుగురితో ఎలా నెట్టుకొస్తున్నావో అర్థంకావట్లేదనేవారు. ఇంకో ఐదుగుర్ని అయినా ఇలాగే సాకగలనని చెప్పేది సుశీల. నిజంగానే ఎంతమంది పిల్లల్నయినా అక్కున చేర్చుకోగల ఓర్పు, సహనం సుశీల సొంతం.

పెద్ద పిల్లలిద్దరు జాహ్నవి, మాళవికకు పెళ్లిళ్లు చేసింది సుశీల. బాబీ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బాబీ అని పిలుస్తుందేగానీ బాబీ అసలు పేరు రాజేష్. చిన్నోడు రాకేష్ ఐదో తరగతి చదువుతున్నాడు. ఆఖరుదైన దీప్తికి ఆరేళ్లు. బడికి రెండురోజులు వెళితే నాలుగురోజులు ఎగ్గొడుతుందది. దానికి ఇంట్లో అందరూ గారాబమే. దీప్తి మీద ఎవరినీ దెబ్బ వెయ్యనిచ్చేది కాదు సుశీల.

అంతా సవ్యంగా సాగిపోతుండగా.. ఒకరోజు మధ్యాహ్నం బాగా కడుపునొప్పితో సుశీల గిల గిలా కొట్టుకుంటోంది. పక్కింటిలోని సుభద్ర చూసి 'అయ్యో ఏమైంది సుశీలక్కా?' అంటూ పొరుగునున్న పార్వతమ్మను, శేషమ్మను పిలిచింది. వాళ్లు వచ్చి. 'ఇది 24 గంటల కడుపునొప్పే.. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి' అన్నారు. వెంటనే సుబ్బారావుకు కబురు పంపి, ఆటోలో సుశీలను ఎక్కించుకుని విజయవాడకి తీసుకెళ్లారు. ఈలోపు సుబ్బారావు ఎవరి బండిమీదో విజయవాడకు చేరుకున్నాడు. గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ పరిస్థితి చూసి ఇప్పట్లో డాక్టరు వచ్చేట్లు లేడని.. ప్రాణం ఇక్కడే పోయేట్లుందని వెంటనే పక్క సందులో ఉన్న ప్రయివేటు ఆసుపత్రికి తీసికెళ్లాడు సుబ్బారావు.

డాక్టరు వచ్చి చూసి... 'వెంటనే ఆపరేషన్ చేయాలి. 30 వేలు అవుతుంది' అన్నాడు. 'అలాగే డాక్టర్‌బాబూ! ముందు మీరైతే ఆపరేషన్ చేయండి సారూ! మీకు దండం పెడతా! దాని బాధ చూడలేకుండా ఉన్నాం...' అన్నాడు సుబ్బారావు. 'డబ్బులు ఇస్తేనే ఆపరేషన్ చేసేది' తాపీగా చెప్పాడు డాక్టర్. 'ఇప్పుడు జేబులో డబ్బులు అన్ని లేవు డాక్టర్‌బాబూ.. హడావిడిగా వచ్చేశాం. అట్టే మీనమేషాలు లెక్కెయ్యక ఆపరేషన్ చేయయ్యా.. నీ కాళ్ళు పట్టుకుంటా. డబ్బులు కట్టే పూచి నాది. ఎక్కడ వేలిముద్ర వేయమంటే అక్కడ వేస్తాను' అంటూ బతిమిలాడాడు. అన్ని కాగితాల మీద వేలిముద్రలేయించుకుని ఆపరేషన్ థియేటర్‌లోకి సుశీలను తీసికెళ్లారు. అరగంట తర్వాత సుశీలను ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు తీసుకొచ్చారు. ఇంకా మత్తులోనే ఉంది సుశీల. వారం తర్వాత సుశీలను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు.

✳✳✳

సుశీలలో మునుపటి హుషారు లేదు. ఎప్పుడూ చలాకీగా ఉండే సుశీల కొద్దిసేపు పనిచేస్తే అలసిపోతుంది. ఎప్పుడూ కడుపులో నొప్పిగా ఉందంటుంది. 'ఆపరేషన్ చేయించాక వారానికి మామూలుగా అవుతావంది పార్వతమ్మ. నెలెల్లి రెండోనెల జొరబడుతున్నా ఏమీ మార్పు లేదు. సుస్తీ మనిషి అయిపోయింది...' అంటూ బాధపడిపోయాడు సుబ్బారావు.

కొన్నిరోజులు ఉండి వస్తానని తల్లి గారి ఊరెళ్లి వచ్చింది. అయినా ఏమీ మార్పు రాలేదు. తన బాధను పంటి బిగువున ఓర్చుకుంటూ అట్లాగే పిల్లల సాయంతో చిన్న చిన్న పనులు చేస్తోంది సుశీల. సుబ్బారావు మునుపటిలా ఇంటిపట్టున ఉండటం లేదు. రాత్రి బాగా పొద్దుపోయాక ఇంటికి వస్తున్నాడు. సుశీలను ఆ స్థితిలో చూసి జాలి కన్నా విసుగ్గా ఉంది సుబ్బారావుకి. ఒక రాత్రికాడ సుశీల కడుపునొప్పితో అల్లాడిపోతుంది. 'ఏమయ్యో... నేను తట్టుకోలేకపోతున్నా.. కాసిన్ని మంచినీళ్లు తెచ్చిపెట్టు...' అడిగింది సుశీల. అప్పుడే నిద్రలోకి జారుకుంటున్న సుబ్బారావుకు చిరాకేసింది.. 'నీ కడుపునొప్పేమోగానీ ఇంట్లో అందర్నీ చంపుకు తింటున్నావు...' అంటూ విసుక్కుంటూ మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఆ చీకట్లో సుశీల కళ్లమ్మట కన్నీళ్లు ధారాపాతంగా కారుతున్నాయి. తన పరిస్థితికి తన మీద తనకే జాలి వేసింది సుశీలకు. కొద్దిసేపటికి తేరుకుని 'నేనూ ఈ బాధను తట్టుకోలేకపోతున్నాగానీ.. కాసింత విషమిచ్చి చంపేయి..' అంది సుశీల. అమ్మ బాధతో మూల్గడంతో అప్పటికే మెలుకువ వచ్చి అలాగే తల్లి వంక చూస్తున్న బాబి ఈ మాట వినగానే ఒక్క ఉదుటన సుశీల మంచం దగ్గరకొచ్చాడు. 'నాన్నా! నీకే ఇలాంటి పరిస్థితి వస్తే అమ్మ నిన్ను ఎలా చూసుకుంటుందో ఒక్కసారి ఆలోచించు' అప్పటికే దుఃఖం వస్తున్నా ఆపుకుంటూ వణుకుతున్న గొంతుతో అన్నాడు. ఒక్కసారి సుబ్బారావుకు ఆ చెంపా ఈ చెంపా వాయించినట్టైంది. నిజమేననిపించింది.

తెల్లారాక తెలిసినవాళ్లని సంప్రదించి సుశీలను విజయవాడకు తీసుకెళ్లాడు సుబ్బారావు. ఈసారి లేడీ డాక్టర్ ఎవరో బాగా చూస్తుందంటే ఆవిడ దగ్గరకు తీసికెళ్లాడు. ఆమె చూసి 'లోపల చాలా ఇన్‌ఫెక్షన్ అయ్యింది. మళ్లీ ఆపరేషన్ చేయాలి. ఇన్నిరోజులూ ఏం చేశారు?' అంటూ సుబ్బారావును కేకలేసింది. 'ఆపరేషన్ చేయించానమ్మా తగ్గిపోతుందని అనుకున్నా. మళ్లీ ఏదో మాయరోగం వస్తుందని మాకెట్టా తెలుస్తుందమ్మా?' అన్నాడు సుబ్బారావు. 'ఆ మనిషి అప్పటి నుంచి కోలుకోకుండా అవస్థపడుతుంది కదా!' అంది డాక్టర్. ఏమీ మాట్లాడకుండా నీళ్లు నమిలాడు సుబ్బారావు. సుబ్బారావును లోపలికి పిలిచింది డాక్టర్. 'ఏమైనా నా ప్రయత్నం నేను చేస్తాను. గ్యారంటీ చెప్పలేను' చెప్పింది డాక్టర్. ఒక్కసారి గొల్లుమన్నాడు సుబ్బారావు. 'నీ కాళ్లు పట్టుకుంటానమ్మా!

ఎట్లాగైనా బతికించు' అన్నాడు సుబ్బారావు. 'చాలా కష్టం. ధైర్యం తెచ్చుకో.. నువ్వంతగా అడుగుతున్నావు కాబట్టి ఒక లక్ష రూపాయలు తెస్తే ఇంకో డాక్టర్‌ను పిలిపించి ఏమైనా ప్రయత్నం చేయవచ్చు' అంది డాక్టర్. 'ఎలాగైనా నేను ఆ లక్షా కడతానమ్మా! నీకు పుణ్యముంటుంది. నన్నూ నా బిడ్డల్ని అన్యాయం చేయకమ్మా!' అంటూ చేతులు పట్టుకుని బతిమిలాడాడు సుబ్బారావు. ముందు ఒక 50 వేలు అడ్వాన్స్ ఇస్తే ఆపరేషన్ మొదలుపెడతానంది డాక్టరమ్మ. తమ్ముడు నాగేశ్వరరావుకు కబురుపెట్టి డబ్బులు తెప్పించేటప్పటికి ఒక రోజు గడిచింది. 50 వేలు డాక్టరమ్మ చేతిలో పెట్టి 'సుశీలను ఎలాగైనా బతికించమని' చేతులు పట్టుకుని బతిమిలాడాడు సుబ్బారావు. 'మరేం ఫర్వాలేదు. నువ్వు డబ్బులుకు వెనకాడటంలేదు కదా! మంచి వైద్యం చేసి ఆమెను బతికించే పూచి నాది' అంటూ సుశీలను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లింది డాక్టర్.

గంట అయ్యిందో లేదో నర్సులు, డాక్టర్లు ఒకటే హడావిడిగా తిరుగుతున్నారు. ఏమైందో అర్థంగాక బయట ఉన్న సుబ్బారావు, బాబి, నాగేశ్వరరావు ఒకటే కంగారుపడుతున్నారు. అప్పుడే థియేటర్‌లోంచి బయటకు వచ్చిన నర్సును 'ఏమైంది?' అంటూ నిలేశాడు నాగేశ్వరరావు. 'మెడిసిన్ రియాక్షన్ ఇచ్చింది. వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసికెళ్లాలి అంటున్నారు డాక్టర్' భయం భయంగా చెప్పింది నర్సు. వెంటనే లోపలికి వెళ్లాడు నాగేశ్వరరావు. 'ఏమమ్మా డాక్టర్ ఏం మందు వేశావు? నా వదినకు ఏమైనా అయ్యిందో నువ్వు బతకవు' అంటూ ఆవేశంగా అరిచాడు నాగేశ్వరరావు. అప్పుడే అక్కడకు వచ్చిన సుబ్బారావు నాగేశ్వరరావుని పట్టుకుని ఆపి 'ఏమైంది డాక్టరమ్మా? ఏమైంది?' ఆందోళనగా అడిగాడు. 'మందు రియాక్షన్ ఇచ్చింది. వెంటనే వేరే ఆసుపత్రికి తీసికెళ్లాలి' చెప్పింది డాక్టర్. 'మరింకెందుకమ్మా ఆలస్యం పదండి తీసుకెళదాం' అన్నాడు సుబ్బారావు. 'నువ్వివ్వాల్సిన 50 వేలు ఇచ్చేస్తే' అంది డాక్టర్. 'అంటే ఆ 50 వేలు ఇచ్చేవరకూ వేరే డాక్టర్ దగ్గరకు తీసికెళ్లరా?' మీద మీదకెళుతూ అడిగాడు నాగేశ్వరరావు. ఇక వీళ్లతో గొడవ పడితే పెద్ద గొడవ అయ్యేటట్లు ఉందని 'ఎంతో కొంత ఇవ్వండి' అంటూ బేరం మొదలుపెట్టింది డాక్టర్. నాగేశ్వరరావుకి, బాబీకి కోపం తెంచుకొచ్చింది. 'నువ్వు ముందు అంబులెన్స్ బయటకు తీసి, వేరే ఆసుపత్రికి తీసికెళతావా? మమ్మల్నే వెళ్లమంటావా?' అని అడిగారు. డాక్టర్ దగ్గర నుండి సమాధానం రాలేదు. సుశీల ఒళ్లంతా వాసిపోయింది. ముఖం, పొట్ట బాగా ఉబ్బిపోయాయి. ఇక లాభంలేదని ఆసుపత్రిలోని అంబులెన్స్‌లోకి సుశీలను ఎక్కించి నాగేశ్వరరావే వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాడు.

అక్కడికెళ్లాక వాళ్లు మళ్లీ ఏదో ఇంజెక్షన్స్ చేసి, మళ్లీ ఆపరేషన్ చేయాలన్నారు. డాక్టర్లంతా మాట్లాడుకుని ఆ రాత్రికి ఆపరేషన్ చేశారు. తెల్లారింది సుశీల కొద్దిగా కళ్లు తెరిచింది. బాబీని దగ్గరకు పిలిచింది. 'నాకు బాగా చేపల కూర, రొయ్యల వేపుడు తినాలనిపిస్తుంది. పట్టుకొస్తావా బాబీ!' అంది సుశీల. బాబీ అలాగే అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. 'ఏడవకు బాబీ.. ఏడవకు. తమ్ముడూ, చెల్లి జాగ్రత్త. చెల్లిని ఎప్పుడూ దెబ్బ వేయొద్దు. మీ నాన్న కూడా జాగ్రత్త!' అని చెప్పింది సుశీల. 'అలాగే' అని తల్లి చేతిలో చెయ్యివేశాడు బాబి. వెంటనే బాబి సైకిల్ తీసుకొని ఇంటికి ఆగమేఘాల మీద వెళ్లాడు. అమ్మమ్మ చేత చేపలకూర, రొయ్యల వేపుడు చేయించుకుని క్యారేజీ సర్దుకుని, మళ్లీ సైకిల్‌పై ఆసుపత్రికి వచ్చాడు. అప్పటికే చివరిదశలో ఉంది సుశీల. మాట పడిపోయింది. బాబీని దగ్గరకు రమ్మని సైగ చేసింది. తన రెండు చేతులతో బాబి వీపు నిమిరింది. రెండు చెంపలు సవరదీసి మెటికలు విరిచింది. అంతే మంచం మీద తలవాల్చేసింది సుశీల. బోరుమన్నాడు బాబి.

సుశీలను ఇంటికి తీసుకొచ్చారు. అంత్యక్రియలకు అన్నీ సిద్ధం చేస్తున్నారు.. 'సుబ్బారావుకి ఏమంత వయస్సయిపోయిందని? ఇద్దరు చిన్న పిల్లలున్నారు. వాళ్లతో ఎట్టా నెట్టుకొస్తాడు? బాబీతోనే తలకొరివి పెట్టించండి' ఓ పెద్దమనిషి సలహా ఇచ్చాడు. చాలామంది అంతే అన్నారు. తనకు గోరు ముద్దలు తినిపించి, ఒళ్లో పడుకుంటే తలనిమురుతూ కథలు చెప్పే తల్లికి చితి పెట్టాలంటే బాబీకి గుండె పిండేసినట్లైంది. చెల్లిని, తమ్ముడిని జాగ్రత్తగా చూసుకోమన్న తల్లి మాటలు గుర్తుకొచ్చి, లేచి పెద్దలు చెప్పినట్లు చితి పెట్టేందుకు సిద్ధమయ్యాడు బాబి.

***

ఇప్పుడు ఆ ఇంటిలో నాటి కళాకాంతులు ఏమీ లేవు. నెల తిరగకుండానే సుబ్బారావు సరళ అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. వచ్చిన పడుచుపెళ్లాంతో ముద్దూముచ్చట్లూ తప్ప, పిల్లల ఆలనాపాలనా పట్టలేదు సుబ్బారావుకు. అంతలోనే అమ్మని నాన్న ఎట్టా మర్చిపోయాడో బాబీకి ఇప్పటికీ సమాధానం దొరకని ప్రశ్న. బాబీకి ఇంటికి రావాలంటేనే ఇష్టమనిపించేది కాదు. అమ్మకిచ్చినమాటే మాటిమాటికి జ్ఞాపకమొచ్చేది బాబీకి. అందుకే బాధను దిగమింగుకుని తమ్ముడిని, చెల్లిని అక్కున చేర్చుకున్నాడు బాబి. ఇప్పుడు వారందరికీ బాబీనే అమ్మానాన్న.

సరళ ఒకరోజు దీప్తిని కొట్టింది. అప్పుడే వచ్చిన బాబి అది చూసి ఉగ్రుడైపోయాడు. 'మా అమ్మ చనిపోతూ 'ఎవ్వరూ దీప్తిని కొట్టొద్దని' చెప్పింది. ఆ చిన్నదేం చేసిందని? ఇంకోసారి కొట్టావో చంపేస్తా?' అంటూ చెల్లెల్ని అక్కున చేర్చుకుని ఓదార్చాడు బాబి. వెంటనే బట్టలు సర్దుకుని పుట్టింటికి వెళ్లిపోయింది సరళ. సుబ్బారావు వచ్చాక విషయం తెలుసుకొని, బాబీ మీద ఇంతెత్తు లేచాడు. వెంటనే తనూ సరళ పుట్టింటికి పయనమయ్యాడు. ఇలా తన మాట నెగ్గించుకొనేందుకు పుట్టింటికెళ్లడం.. తిరిగి రావడం సరళకు రివాజైపోయింది.

ఇవన్నీ ఓ కంట కనిపెడుతూనే ఉన్నాడు బాబి. సంవత్సరం గడిచాక బాబీ కూడా పెళ్లి చేసుకుని ఆస్తులు పంచేసుకుని, తమ్ముడిని తీసుకొని ఆ ఇంట్లోంచి బయటకు వచ్చేశాడు. ఈసారి కొత్త ప్రయోగం చేసింది సరళ. సుశీల పుట్టింటివాళ్లతో తెగతెంపులు చేయించింది సరళ. వాళ్లు ఏ కార్యానికి పిలిచినా భర్తను వెళ్లనిచ్చేది కాదు. పిల్లలు వెళితే సుబ్బారావును సరిగ్గా చూడకుండా నిర్లక్ష్యం చేయడం ప్రారంభించింది. తండ్రి బతిమిలాడటంతో బాబీ అమ్మ పుట్టింటివైపు వారి కార్యాలకు హాజరుకావడం మానుకున్నాడు. నాలుగేళ్లలా గడిచాయి. వారిలో మార్పులేదు. ఆడపిల్లలకు పుట్టింటి నుండి జరపాల్సినవన్నీ బాబీ చూడాల్సిందే. డబ్బు మాట దేవుడెరుగు. కనీసం మాట సాయం చేసేవారు లేరు. మంచీచెడూ మాట్లాడుకోడానికీ కరువై ఒకలాంటి ఒంటరితనం ఆవహించింది బాబీని.

అనుకోకుండా దూరపు బంధువు ఒకాయన ఫోను చేశాడు. ఆమాటా ఈమాటలో తెల్లారి చిన్నమ్మ కూతురు పెళ్లి అని తెలిసింది. ఏమాత్రం ఆలోచించకుండా అప్పటికప్పుడు బయలుదేరి వెళ్లాడు బాబి. బస్టాండుకు మేనమామ కొడుకు వచ్చి తీసుకెళ్లాడు.

ఇంట్లోకి అడుగు పెడుతుంటే బాబీ హృదయాన్ని ఆనందం, ఆవేదన ఒక్కసారిగా కుదిపేసినట్లయ్యింది. అయినా అలాగే నిబాయించుకుని లోపలికి అడుగుపెట్టాడు. అంతే అమ్మ చెల్లెళ్లు, మేనమామ, వాళ్ల పిల్లలూ అందరూ బాబీని చుట్టుముట్టేశారు. బాబీని ఆలింగనం చేసుకొనేవారు కొందరైతే, చేతులుతో నిమిరి 'ఎంత పెద్దోడివైపోయావురా?' అంటూ ఆప్యాయంగా అక్కున చేర్చుకునేవారు మరికొందరు. అందరి ప్రేమ ఒక్కసారిగా బాబీని వెల్లువలా చుట్టేసింది. ఎన్నాళ్ల నుండో ఈ ప్రేమానురాగాలకు దూరంగా ఉండి గడ్డకట్టిపోయిన బాబీ హృదయం వర్షించడం ప్రారంభించింది. 'ఎవరేమైనా మిమ్మల్ని వదులుకోను.. మమ్మల్నీ మీరు వదలిపెట్టొద్దు..' అంటూ చిన్నపిల్లాడిలా బోరుమన్నాడు బాబి.

'మేమెన్ని కబుర్లు పంపినా ఆ ఇంటి కాకి ఇటువైపు రాకపోయేసరికి మేమూ మానుకున్నాంగానీ.. మిమ్మల్ని ఎలా వదులుకుంటామురా..? మా రక్తంలో రక్తం..' అంటూ మేనమామలూ బాబీని అక్కున చేర్చుకున్నారు.

'నిన్ను చూత్తావుంటే మా సుశీలను చూసినట్లుందిరా..! అదే ఉంటే ఇంకెంత సందడిగా ఉండేదో ఈరోజు.. నిన్ను మాలో కలుపుకునేవాళ్లం కూడా... నువ్వేం బాధపెట్టుకోమాక.. ఇప్పటికైనా వచ్చి మంచి పనిచేశావు.. మీకు మేమంతా ఉన్నాం..' అన్న వారి మాటలతో 'ఎంత ప్రేమను మా కోసం దాచి ఉంచావమ్మా.. ఎంత ఆలస్యంగా తెలుసుకున్నాను.. ఇన్నాళ్లూ నాన్న గురించి మౌనంగా ఉండిపోయాను.. ఈ వేగవంతమైన జీవనంలో ఎంత డబ్బుపోసి కొన్నా దొరకని ఆప్యాయతా, అనురాగాలను మాకు మిగిల్చావు. నా అవివేకాన్ని మన్నించమ్మా!' అంటూ అమ్మను తలుచుకున్నాడు బాబి.

★

కొత్త పుస్తకాలు

ఆర్థిక సంక్షోభాలను అర్థంచేసుకోవడానికి...

"ఎ బి సీస్ ఆఫ్ ది ఎకనమిక్ క్రైసిస్ వాట్ వర్కింగ్ పీపుల్ నీడ్ టు నో" (ఆర్థిక సంక్షోభం ఓనమాలు – కార్మిక వర్గం తెలుసుకోవాల్సింది ఏమిటి ?) పుస్తకం ఆద్యంతం నదీ ప్రవాహంలా సాగిపోతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను నియంత్రిస్తున్న అమెరికాలోనే గృహ రుణాల సంక్షోభం తారాస్థాయిలో తలయెత్తి అది ద్రవ్య సంక్షోభం గా మారిన వైనం వస్తువుగా ఈ పుస్తక రచన సాగింది. ఫ్రెడ్ మెగ్డోఫ్ మరియు మైఖియాల్ డి.యేట్స్ కార్మిక వర్గం కోసం వారికి అర్ధమయ్యే శైలిలో వ్రాశారు. రాజకీయ అర్ధశాస్త్ర పాఠాలను, సమకాలీన వాస్తవాలకు కార్మిక వర్గ అనుభవాలను జోడించి వివరించిన తీరు విలక్షణంగా వుంది. రచయితలు అమెరికా నుండి ప్రచురితమయ్యే వామపక్ష మాస పత్రిక "మంత్లీ రివ్యూ" సంపాదక వర్గ సభ్యులు, ఫైనాన్షియల్ అర్థశాస్త్ర బోధకులు కూడా. ఈ పుస్తకం విలియం షేక్స్పియర్ ప్రసిద్ధ నాటకం "మ్యాక్ బత్"లోని సన్నివేశంతో మొదలు అవుతుంది. "కుత్సితులైన మంత్రగత్తెలు విషపూరితమైన విందు భోజనాన్ని అమృత భాండమనుకొని కేరింతలతో ఆరగించడం' ఆ సన్నివేశ సారాంశం. వెలుగులు విరజిమ్మే కాంతి పుంజాలుగా భ్రమింప చేసిన నయా ఉదారవాద విధానాలు, మానవ జీవితాల్ని చీకటి కుహరాల్లోకి నెట్టేసిన వైనాన్ని రచయితలు చారిత్రక సంఘటనలతో, సైద్ధాంతిక వివరణలతో హృద్యంగా, విజ్ఞానదాయకంగా వివరించారు. ఈ పుస్తకంలో పదమూడు అధ్యాయాలు వున్నాయి. "తుఫాను ముందు ప్రశాంతత"లో సంక్షోభ నేపధ్యాన్ని వివరించారు. "పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలు సంక్షోభానికి మూలకారకాలు" అనే అధ్యాయంలో పెట్టుబడుల్ని కేంద్రీకరించే వైనాన్ని గణాంకాలతో సహా ముందుంచారు. ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ఆర్థిక సంక్లిష్టతను రచయితలు విశ్లేషించారు. "నయా ఉదారవాదం" అధ్యాయం ఈ పుస్తకానికి తలమానికం లాంటిది. నయా ఉదారవాద విధానాలతో అమెరికాలో తీవ్రంగా పెరిగిన అసమానతలను ఈ పుస్తకం స్పష్టపరుస్తుంది. అదే సందర్భంలో రీగన్ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను దుర్మార్గమైన పద్ధతులలో విచ్చిన్నం చేసి, ఉక్కుపాదంతో అణిచే చర్యలతో అమెరికాలో 1970 లో 23.5 శాతంగా వున్న యూనియన్ సభ్యత్వాలు,



1990 దశకానికి 12.4 శాతానికి పతనమవ్వడం జరిగింది. ఇలాంటి వివరాలతో నయా ఉదార వాద విధానాల కార్మిక వ్యతిరేక స్వభావాన్ని రచయితలు ఎండగట్టారు. మితిమీరిన స్పెక్యులేషన్తో, నూతన ద్రవ్య ఉత్పత్తులతో ఆర్థిక వ్యవస్థ జూదశాలగా మారుతుందని, "రిస్క్" వ్యవస్థీకృతమై, అత్యాశ చిందులతో "ద్రవ్య విస్ఫోనానికి" దారితీసి, ఆర్థిక వ్యవస్థలు నేల కూలటం జరుగుతుందని, వీటి దుష్ప్రభావాలు కార్మిక వర్గంపై తీవ్రంగా వుంటాయని "ఫైనాన్షియల్ విస్ఫోటనం" అధ్యాయంలో పెట్టుబడిదారీ వ్యవస్థలో తాజా కోణాన్ని రచయితలు మార్కిస్ట్ దృక్పథంతో వివరించారు. అమెరికాలో గృహ రుణ బూం విజృంభణ తీరుతెన్నుల క్రమణికను వివరిస్తూ రుణ విస్ఫోనానికి దారితీసిన పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్లుగా వివరించారు ఏ ఆదాయం లేని తొంభై సంవత్సరాల ముదుసలికి గృహ రుణం యిచ్చిన ఉదంతం, రుణాల్ని ప్యాకేజీలుగా మార్చి రుణ డెరివేటివ్లుగా ఫైనాన్స్ మార్కెట్లో ట్రేడ్ చెయ్యటం-నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో పోషించబడే అంతులేని లాభార్జనకు, దురాశకు నిలువెత్తు దర్పణాలు గా రచయితలు వర్ణించారు. అమెరికాలోని దుస్థితికి తక్షణ పరిష్కారాల్ని రచయితలు సూచించారు. శాశ్వత పరిష్కారం సంక్షోభాలకు నెలవైన పెట్టుబడి దారి వ్యవస్థను కూలద్రోసి, సోషలిస్ట్ వ్యవస్థను నిర్మించడం లోనే వుందని, కార్మిక వర్గం అందుకు నిస్సంకోచంగా సమాయత్తం కావాలని రచయితలు నిండైన విశ్వాసంతో వుద్ఘోదించారు. అభ్యుదయకాముకులకు, పెట్టుబడిదారి ప్రపంచీకరణను ఎదురొడ్డి పోరాడుతున్న ఉద్యోగ, కార్మిక శ్రేణులకు ఈ పుస్తకం సైద్ధాంతిక పటిమను పెంచుతుంది. ఆర్థిక సంక్షోభాలను సరళతరంగా, వారికి అర్థమయ్యేటట్లు చెప్పడంలో రచయితలు విజయవంతమయ్యారు. ఆంగ్లంలో ఉన్నా, కనీస భాషా పరిజ్ఞానంతోనైనా తేలికగా అర్థం చేసుకోవచ్చు. ఈ పుస్తకం కార్మికవర్గానికి ఇస్తున్న, అవగాహన నేపథ్యంలో, ఈ ఆంగ్లప్రతిని తెనుగీకరించి అందరికీ అందుబాటులోకి తెస్తే, మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

- యన్.ఉమామహేశ్వరి

స్వీకారం



కథాపురి
చీరాల పట్టణ రచయితల కథలు
వడలి రాధాకృష్ణ
వంగర పరమేశ్వరరావు
వెల : 125/-
పేజీలు : 146
ప్రతులకు :
వడలి శేష వరలక్ష్మి
ఐటిసి లిమిటెడ్
ఐఎల్‌టిడి మేనేజర్ క్వార్టర్స్
చీరాల-523157

మధురశ్రీ
మథనం
ఉమ్మడిశెట్టి సాహితి
వెల : 60/-
పేజీలు : 82
ప్రతులకు :
ఉమ్మడిశెట్టి సాహితి
312 - రాజహంస ప్యాలెస్ అపార్ట్‌మెంట్స్
ఆర్.టి.సి. బస్టాండు దగ్గర
అనంతపురం - 515001
మరియు
విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారి
అన్ని శాఖలు



"పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు నేను చెప్పులు పోగొట్టుకోలేదు" అని ఎవరినైనా సరే గుండెల మీద చేతులు వేసుకొని చెప్పమనండి. కొంచెం కష్టమేనేమో! "కాదు కూడదు. అలాంటివారు వుండే వుంటారు. మేం కనిపెడతాం" అంటూ కొత్త బాటా చెప్పులు వేసుకొని మరీ వెతికినా కనిపించరు. సొమ్మంటే ఎంత జాగ్రత్తగా వుండే వారైనా సరే! ఏదో ఒక సమయంలో చెప్పులు పోగొట్టుకోవడం సహజం. రెండు చెప్పులూ పోకపోయినా కనీసం ఒక చెప్పయినా పోగొట్టుకున్న వారి జాబితా కూడా చిన్నదేం కాదు. కారణాలు...సందర్భాలు...వేరైనా ఈ అనుభవం ప్రతి ఒక్కరి డైరీలోనూ తప్పక వుంటుంది. తరచూ చెప్పులు పోగొట్టుకునేవారూ తక్కువేం కాదు. అలాంటి కోవకు చెందినవాడే సుబ్బారావు. ఈయనగారు ఎక్కడికైనా ప్రయాణమౌతున్నాడూ అంటే ఇంట్లో అందరికీ దడ. పిన్నల దగ్గరనుంచి పెద్దల వరకు అంతా సుబ్బారావుకి చెప్పల జాగ్రత్త గురించే చెప్తుంటారు. ఓసారి సుబ్బారావు పెళ్లికి వెళ్లాల్సి వచ్చింది... ఇంక ఆ ఇంట్లో హడావిడి చూడాలి!



నాన్న చెప్పులు!

"అమ్మా...నాన్న ఊరెళుతున్నాడా?" తల్లిని కుతూహలంగా అడిగాడు పదేళ్ల పండు.

"అవు(నా..." దిగాలుగా సమాధానం వచ్చింది అనిత నోటి నుంచి.

"ఏంటీ...అల్లుడు టూరెళుతున్నాడా? ఇంకేముంది. ఈసారి ఆ కొత్త చెప్పులకు కూడా రెక్కలొచ్చేస్తాయి! నువ్వు మరో జత రెడీ చేసే పనిలో వుండమ్మాయ్" చుట్టపుచూపుగా వచ్చిన అనిత తండ్రి హితోపదేశం.

"ఏవిటీ...మా అబ్బాయి పాదరక్షల పురాణం మీదాకా వచ్చిందీ..." మురిపెంగా అడిగాడు సుబ్బారావు తండ్రి వియ్యంకుణ్ణి.

"మారి...అదేమైనా చిన్న విషయమా. మా అమ్మాయి ఫోన్ చేసిందీ అంటే సగానికి సగం టైములో మీ అబ్బాయి చెప్పుల గురించి చెప్పడానికే సరిపోతుందనుకోండి...." బడాయిగా చెప్పాడా పెద్దాయన.

"అమ్మా...ఈసారి నాన్నకు బూట్లు ఇచ్చి పంపించు. అవైతే బస్సులో విడవడానికుండదు. కాళ్లకే అట్టిపెట్టుకుంటాడు. బూట్లు సేఫ్‌గా ఇంటికొస్తాయి...." గొప్ప ఐడియా ఇచ్చినట్టు ఫోజుపెట్టి మరీ చెప్పింది సుబ్బారావు కుమార్తె.

"హలో...పోయినసారి దసరా సెలవులకు అందరం కలిసి ఊరెళ్లేప్పుడు నాన్న బూట్లేకదా వేసుకొచ్చింది...అప్పుడేమైందో గుర్తులేదా!"

"ఓస్...నిజమే. ఆయనగారు బూట్లు విడిచి ఒక కవర్‌లో వేసుకొని తలకింద పెట్టుకొని మరీ నిద్రపోయాడు. తెల్లారి లేచేసరికి బూట్ల కవర్ హుష్ కాకి...అప్పుడు ఎవరో పెద్దమనిషి దయతలచి తన దగ్గర అదనంగా వున్న బాత్‌రూమ్ చెప్పులిచ్చి ఆదుకున్నాడు కాబట్టి సరిపోయింది..."

"ఓస్ ...పిల్లలూ! ఇంకో సంగతి మర్చిపోయినట్టున్నారే. మన సుభద్ర పిన్నిగారబ్బాయి పెళ్లికెళ్లేటప్పుడు కూడా బూట్లే కదా వేసుకెళ్లారు. రైల్లో వెళ్లడం...అక్కడినుంచి బస్సులో పెళ్లి ఇంటికి చేరుకోవడం...పెళ్లి చూడడం...అంతా అయిపోయింది. నాన్నగారి బూట్లు భద్రంగానే వున్నాయని చాలా సంతోషించామా! అక్కడ ఊళ్లో వాడుకోడానికి స్లిప్పర్లు కూడా పెట్టుకొచ్చారు. ఆటో ఎక్కాక గుర్తొచ్చి అడిగితే పిన్నీ వాళ్లు నవ్వుకుంటూ తెచ్చిచ్చారు...."

"అవునమ్మా...తీరా వాటిని ఆటోలో మర్చిపోయొచ్చారుకదూ..."

"అవునమ్మా...నాన్న మరేం మర్చిపోడుకదా. ఈ చెప్పులే ఎందుకు మర్చిపోతాడు? అసలు ఆయన ఇప్పటివరకు ఎన్ని జతల చెప్పులు పోగొట్టుకున్నారు?...చెప్పవా. ప్లీజ్" అనిత చుట్టూ చేరి పిల్లలంతా పట్టుపట్టారు.

బెడ్‌రూమ్‌లో ప్రయాణానికి సిద్ధమౌతున్న సుబ్బారావుకి ఈ సంభాషణంతా వినిపిస్తూనే వుంది. అప్పటి దాకా భరించాడు కానీ...చివరికి తన వల్ల కాలా!

"ఇక ఆపుతారా...పాదరక్షల పురాణం! ఇదేమైనా రామాయణమా? భారతమా మళ్లీ మళ్లీ విని తరించడానికి. మరీ చిన్నా పెద్దా లేకుండా పోతోంది ఇంట్లో. నోరు మూసుకొని ఎవరి పనులు వాళ్లు చేసుకోండి...ఆయ్..." అంటూ కోపంగా బాత్‌రూమ్‌లో దూరి దబాల్న తలుపేసుకున్నాడు.

సుబ్బారావుకు కోపమొచ్చిందని తలుపు వేసిన శబ్దాన్ని బట్టి అర్థమైంది కుటుంబ సభ్యులకు. ఇంక అప్పటి నుంచి ఇంట్లో ఒక్క మాట వినిపిస్తే ఒట్టు. అంతా మూగాసైగలే. అన్ని పనులూ నోటి మాట వాడకుండానే జరుగుతున్నాయి. ఎట్టకేలకు సుబ్బారావుకు సెండాఫ్ ఇచ్చారు వాకిట్లోంచే.

◆◆◆

తన చెప్పుల గురించి ఇంట్లో అంత చర్చ నడవడం సుబ్బారావుకు అస్సలు నచ్చలా. ఈసారి ఎలాగైనాసరే తన చెప్పుల్ని జాగ్రత్తగా తీసుకురావాలనుకున్నాడు. బస్సులో తన సీటు నెంబరు చూసుకొని కూర్చున్నాడు. ఎంతకీ చెప్పులు మాత్రం విప్పట్లా. రాత్రి ప్రయాణం కదా. ఎంతసేపని అలా చెప్పులు వేసుకొనే కూర్చుంటాడు. కాళ్లు పీకసాగాయి. పంటి బిగువున మరో గంటసేపు అలాగే కూర్చున్నా...తర్వాత వల్ల కాలా! మెల్లగా చెప్పులు విడిచి సీటుకింద బాగా వెనక్కి జరిపి పెట్టి చూసుకున్నాడు. అక్కడైతే భద్రంగా వుంటాయని ఒకటికి పదిసార్లు నిశ్చయించుకున్నాక...ప్రశాంతంగా గురకపెట్టి నిద్రపోయాడు. తెలతెలవారుతుండగా మెలకువ వచ్చింది. ఆ వెంటనే చెప్పులు కూడా గుర్తొచ్చాయి. గబుక్కున వంగి సీటుకింద చూసుకున్నాడు. చెప్పులు సేఫ్. ఎక్కడైతే పెట్టాడో అక్కడే వున్నాయి. ఒక్క అంగుళం అటుగానీ ఇటుగానీ కదిలిన సూచనలు లేవు. దాంతో తృప్తిగా నిట్టూర్చి మళ్లీ నిద్రలోకి జారుకున్నాడు. కాసేపటికి పక్క సీట్లో వ్యక్తి లేచి

"సార్...కొంచెం కాళ్లు తీస్తారా విజయవాడ స్టాప్ వచ్చింది. నేను దిగాలి.." అంటూ తట్టి లేపేసరికి ఉలిక్కిపడి లేచాడు సుబ్బారావ్.. వెంటనే తన సీటు కింద చెప్పులు చూసుకున్నాడు. అవక్కడే భద్రంగా వున్నాయి. ఆ తర్వాతే అతనికి దారి ఇచ్చి పంపించాడు. మరో గంటకి గుంటూరులో దిగడానికి చెప్పులు బయటికి లాగాడు. అంతే...చేతికొచ్చిన చెప్పులను చూసి హతాసుడయ్యాడు. తన కొత్త చెప్పుల స్థానంలో అలాంటివే పాత చెప్పులు దర్శనమిచ్చాయి. అప్పటికే బస్సంతా ఖాళీ అయ్యింది. తను ఒక్కడే మిగిలాడు. ఎవరినీ ఏం అడగడానికి లేదు. ఒక్కసారిగా ఇంట్లో అందరూ తనను వెక్కిరించినట్టు అనిపించింది. ఏం చేస్తాడు పాపం. అరిగిపోయిన చెప్పులను ఈడ్చుకుంటూ కిందికి దిగాడు. కాసేపటికి అతగాడి మొహంలో విజయగర్వం తొంగి చూసింది. ఎందుకంటే తన చెప్పులు మారాయిగానీ...పోలేదుకదా...!

- అంజన . కె

కవల బాతులేవి?





నేర్చుకుందాం

దారి కనుక్కోండి



జవాబులు :

కవల బాతులేవి? : బి, డి.

8 తేడాలు: 1. ఎడమ చేతివైపు ఆకులు, 2. ఉడుత నెత్తిమీది నక్షత్రం. 3. తోక, 4. తోకమీది సున్న, 5. రాలిపడే మామిడికాయ, 6. రాలిన ఆకు, 7. కాలిదగ్గరి గడ్డి. 8. కుడిచేతివైపు ఆకు.

8 తేడాలు గుర్తించేద్దాం



ఔనా

గెరిల్లాలు రోజుకి 14 గంటలు బొజ్జుంటాయి.

మేక కనుపాపలు దీర్ఘచతురస్రాకారంలో వుంటాయి



ఒక కోడి సగటున ఏడాదికి 19 డజన్ల గుడ్లు పెడుతుంది.



మగ సింహం గుహలో విశ్రాంతి తీసుకొనేటప్పుడు...ఆడ సింహం బయటికెళ్లి ఆహారం తీసుకొస్తుందంట.

చుక్కలు కలపాలోచ్

మాటల కోట - 20

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2			3	4		5
				6				
7			8		9		10	
		11			12	13		
	14					15		
16			17		18			19
20			21	22			23	
		24				25		
26					27			

నిలువు :

1. జలయజ్ఞం కాదు ఇదంటాయి ప్రతిపక్షాలు (4)
2. రాజు కాదు ఆమె (2)
4. పిచ్చి (2)
5. 3 అడ్డానికి వ్యతిరేకం (4)
6. చిరంజీవి చిన్నవాడా? (2)
8. పెద్ద సోదరి (2)
9. కిందనుంచి చోటు (2)
11. ఇంతకు ముందు, గతంలో (3)
13. తగాదే (3)
16. ప్రేమ (4)
17. కింద నుంచి ఎల్లప్పుడూ (2)
18. చిన్న కత్తి (2)
19. చీకటి (4)
22. దారి మార్చిన పొడి, చూర్ణం (2)
24. కిందనుంచి చైనా దేశానికి సంబంధించిన (2)
25. ఉత్పత్తిలో కీలకమయినది ఇదే (2)

అడ్డం :

1. దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకో తాపీగా చెప్పాడాయన (4)
3. అనుకూలం (4)
7. శ్రేష్ఠమైన (2)
8. అప్పు (3)
10. మొదలుపెట్టు, ఆవేశించు (2)
11. ఒక భాగం (2)
12. అమ్మ నాన్న, నాన్నకే నాన్న (2)
14. దారితప్పిన కొంచెం, స్వల్పమైన (2)
15. కదలిక, మార్పు (2)
18. ప్రాణులన్నింటికీ ఇదే చివరి అంకం (2)
20. బావి (2)
21. వస్తువు (3)
23. అమృతం (2)
26. పెద్ద నల్లచీమకు వ్యవహార నామం (4)
27. ప్రేమ, ఇష్టం (4)

మాటలకోట - 19 జవాబు

1 వే	2 మ	న		3 వ		4 వా	5 హి	6 ని
7 గు	సి		8 వ	ని	9 త		10 మ	నా
లు		11 మ	న	లో	మా	ట		దం
	12 బ		జ		ష		13 క	
14 గ	తు	కు		15 శ్రీ		16 కొ	ర	వ
	కు		17 ఆ		18 లు		వు	
19 ఉ		20 మా	ట	21 ల	కో	ట		22 సం
23 గా	24 లి		25 లు	పు	క		26 తి	క్రాం
27 ది	వా	ణం		వి		28 వి	భ్రాం	తి

పాపం లేడిపిల్ల!


ఓరోజు లేడిపిల్ల వేటగాడి నుంచి తప్పించుకుని పరిగెట్టసాగింది.
అమ్మయ్య...దగ్గర్లో గుహ కనిపిస్తోంది. అక్కడ దాక్కుంటాను!
లేడిపిల్ల వేగంగా పరుగెత్తుకుంటూ వేటగాడి నుంచి తప్పించుకొంది.
నేను ఇక్కడ సురక్షితంగా వుంటాను.
పాపం! లేడిపిల్ల!! ఆ గుహలో దానికి సింహం రూపంలో మరో ప్రమాదం కనిపించింది.
ఆహా! ఏమి నా అదృష్టము!! నాకోసం ఆహారం నడుచుకుంటూ వస్తోంది!
సింహం లేచి నిలబడి ... ఒళ్లు విరుచుకొని... పెద్దగా గర్జిస్తూ లేడిపిల్ల మీదకు దూకింది.
గుర్ర్..ర్ర్..ర్ర్...
సింహం ఒక్క దుముకుతో లేడిపిల్ల వీపుమీద పడింది.
నిన్ను పట్టేశా...
నేను పెనం మీద నుంచి పొయ్యి లోకి దూకి తప్పు చేశాను. ఓ...నన్ను రక్షించండి!
నీతి: ఏదైనా ప్రమాదం నుంచి తప్పించుకొనేటప్పుడు...మరో ప్రమాదంలో చిక్కుకోకుండా జాగ్రత్తపడాలి.


హృదయపూర్వక శుభాకాంక్షలతో...
మిత్రుడు, సోదరుడు
శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర గారు
ప్రతిష్టాత్మకమైన సంగం డైరి ఛైర్మన్‌గా
పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న
శుభ సందర్బంగా హృదయపూర్వక
శుభాకాంక్షలతో..
నర్రా బాల వెంకట రామకృష్ణ
(బాలకృష్ణ)
మండల పరిషత్ అధ్యక్షులు,
పెదనందిపాడు, గుంటూరుజిల్లా